www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
మంగళవారం 7 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 220 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH



## విశ్వశాంతి మహాయాగ మహోత్సవం, పూర్ణహుతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 06:**
ఆదిలాబాద్ పట్టణంలోని డైట్ మైదానంలో నిర్వహిస్తున్న విశ్వశాంతి మహాయాగ మహోత్సవం కార్యక్రమంలో పూర్ణహుతి కార్యక్రమంలో శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు... దేవుని నామస్మరణతో ఆధ్యాత్మికత అధిక సంఖ్యల భక్తులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్ స్టేషన్

## వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మంత్రి నరేంద్రమోదీ











**హైదరాబాద్ వెలుతురు జనవరి 06:**
చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్ స్టేషన్ ప్రారంభోత్సవం సందర్బంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన ప్రసంగంలోని ముఖ్య అంశాలు..
నేను కార్పొరేటర్ గా వున్నప్పుడు పార్టీ వేరైనా మా అన్న, మంత్రి శ్రీధర్ బాబు నాకు ఎంతో సహకరించారు. పార్టీ వేరు కాబట్టి పొగిడితే ఇబ్బంది వస్తదేమోనని ఆగుతున్న. ఇక ఈ కార్యక్రమానికి వస్తే...
సరిగ్గా పదేళ్ల క్రితం ఏ రైల్వే స్టేషన్ గుర్తుకొచ్చినా... కంపు కొట్టే టాయిలెట్లు, అశుద్ధంతో నిండిపోయిన రైల్వే ట్రాక్ లు, కనీస సౌకర్యాల్లేక ఇబ్బంది పడుతున్న జనం, ఎప్పుడు ట్రైన్ వస్తుందో తెలియక టెన్షన్ పడుతున్న ప్రయాణీకులే కన్పించే వాళ్లు... వందేళ్ల నాటి రైల్వే స్టేషన్లు కూడా కనీస అభివృద్ధికి నోచుకోక, కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణం లేక బ్రిటీష్ కాలం, నిజాం కాలం నాటి రైల్వే స్టేషన్లన్నీ శిథిలావస్థలో కన్పించేవి.
కానీ మన ప్రియతమ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోదీ గారి పుణ్యమా? అని దేశంలో రైల్వే స్టేషన్ల, రైల్వేల రూపురేఖలే మారిపోయినయ్. ముఖ్యంగా తెలంగాణలో రైల్వే లేన్ల నిర్మానం, రైల్వే స్టేషన్ల రూపురేఖలే మరుతున్నయ్. గత పదేళ్లలోనే ఏకంగా 32 వేల కోట్ల రూపాయలకు పైగా తెలంగాణలోని రైల్వేల అభివృద్ధికి 2 లో..


2 లో..

### సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులు ఉపముఖ్యమంత్రి బట్టివిక్రమార్క తో చర్చలు




## చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం

- కేంద్రం సహకరిస్తే ట్రిలియన్ ఎకానమీ
- ప్రధాని మోడీకి సిఎం రేవంత్ వినత

**హైదరాబాద్,జనవరి6( వెలుతురు):**
కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం 2 లో..

## ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు ముగింపు పలకండి

- వేతనాల పెంపు సమస్యను పరిష్కరించండి
- రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- బండి సంజయ్ ను కలిసిన సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు
- చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప సమస్యలను పరిష్కరించడం లేదని వెల్లడి



**హైదరాబాద్ వెలుతురు జనవరి 06:**
గత 28 రోజులుగా నిరవధికంగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యకు ముగింపు పలకాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వేతనాల పెంపుసహా ఆయా ఉద్యోగులు ప్రతిపాదించిన 2 లో..



## మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

- అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తా
- అభివృద్ధి కోసం ముందుకు వెళ్లడమే ధ్యేయం
- ఓల్డ్ సిటీ కాదు..ఒరిజనల్ సిటీ అన్న రేవంత్
- రెండో అతిపెద్ద ప్లై ఓవర్‌కు ప్రారంభోత్సవం

**హైదరాబాద్,జనవరి6( వెలుతురు):**
ప్రధాని మోడీతో కొట్లాడి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని ఒరిజనల్ సిటీ అన్నారు. అవసరమైతే అభివృద్ధి కోసం ఎంపి అసదుద్దీన్ 2 లో..

## రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు

- సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం
- వరంగల్‌లో ఎలక్ట్రిక్ల బస్సులకు మంత్రుల ప్రారంభం
- ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్న మంత్రి పొంగులేటి

**వరంగల్,జనవరి6( వెలుతురు):**
రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు కట్టిస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం అన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్దిదారులకు అందిస్తాం అని అన్నారు. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర పక్రియ, అర్హులకు తప్పకుండా 2 లో..



## కూటమిలో వేలుపెట్టే ప్రయత్నంలో జగన్

- బూత్ లెవల్ నుంచి అంతా అప్రమత్తంగా ఉండాల్సిందే
- కూటమిని విచ్ఛిన్నం చేయడం జగన్ తరం కాదు
- ఐటి శాఖ మంత్రి లోకేశ్ వెల్లడి



**భీమవరం,జనవరి6( వెలుతురు):**
కూటమిలో మిస్ఫైర్, క్రాస్ ఫైర్, విడాకులు వంటివి ఉండవని ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. అయితే కూటమిని విడదీసే పనిలో సైకో వైఎస్ జగన్ ఉన్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బూత్ లెవెల్ నుంచి జాతీయ 7 లో..



## బిఆర్ఎస్ శకం ముగిసింది

- వచ్చే ఎన్నికల నాటికి కనుమరుగు
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం

**ఆదిలాబాద్,జనవరి6( వెలుతురు):**
తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీనే ఉండదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం 2 లో..



## తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం

- లాయర్‌ను అడ్డుకోవడంపై కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్,జనవరి6( వెలుతురు):**
ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్ద తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చట్టాన్ని గౌరవించే సాధారణ పౌరుడి ఏసీబీ కార్యాలయానికి వచ్చా. కానీ రాజ్యాంగ బద్ధంగా తనకు దక్కిన హక్కులను కాలరాసేలా ఈ ప్రభుత్వం 2 లో..

## కుప్పంలో సూర్య ఘర్' సోలార్ పైలట్ ప్రాజెక్టు

- ప్రతి ఇంటిలో నెలకు 200 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి
- ఏడాదికి రూ.4వేల విలువైన కరెంట్ ఉచితంగా వినియోగం
- 'స్వర్ణ కుప్పం విజన్-2029' డాక్యుమెంటరీని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

**చిత్తూరు,జనవరి6( వెలుతురు):**
మన ఇళ్లపై మనమే కరెంట్ ఉత్పత్తి చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సౌర, పవన విద్యుత్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చామని.. వీటి కారణంగా ప్రజలపై బిల్లుల భారం తగ్గుతుందన్నారు. కుప్పం నియోజకవర్గంలోని నడిమూరు గ్రామంలో 'సూర్య ఘర్' సోలార్ పైలట్ ప్రాజెక్టును చంద్రబాబు




ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఇంటిలో నెలకు 200 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేసుకొనేందుకు అవకాశం ఉందన్నారు. 60 యూనిట్లు 7 లో..

## సంక్రాంతి రద్దీకి ప్రత్యేక రైళ్లు

- పలు రూట్లలో ప్రకటించిన దక్షిణమధ్య రైల్వే

**హైదరాబాద్,జనవరి6( వెలుతురు):**
సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. కాచిగూడ/చర్లపల్లి నుంచి శ్రీకాకుళం రోడ్ మధ్య ఆరు ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్లు వెల్లడించింది. జనవరి 11, 12, 15, 16 తేదీల్లో కాచిగూడ – శ్రీకాకుళం రోడ్ మధ్య ఈ రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. అలాగే, చర్లపల్లి– శ్రీకాకుళం రోడ్డుకు 8, 9 తేదీల్లో రెండు రైళు సర్వీసులందిస్తాయి. కాచిగూడ – శ్రీకాకుళం రోడ్ (07615) రైలు జనవరి 11, 15 తేదీల్లో సాయంత్రం 5.45 గంటలకు బయల్దేరి 7 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులు ఉపముఖ్యమంత్రి బట్టివిక్రమార్కతో చర్చలు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 6:**

సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జరిగిన చర్చల్లో, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మరియు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నా రెడ్డి పాల్గొన్నారు. ఉద్యోగుల ఆర్థికేతర సమస్యలపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం, త్వరలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సమ్మె సమయంలో ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వంతో సమన్వయం కల్పించేందుకు ప్రొఫెసర్ కోదండరాం చేసిన కృషికి ఉద్యోగులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం

చర్లపల్లి టెర్మినల్‌ను ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొన్నా సిఎం రేవంత్.. ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. డ్రైపోర్టు ఇవ్వాలని ప్రధానిని కోరుతున్నాని అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి, మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉందన్నారు. ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు 374 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోందని.. రీజనల్ రైల్ అవసరం కూడా ఉందన్నారు. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుందన్నారు. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. 1 ట్రిలియన్ ఎకానమి కాంట్రిబ్యూట్ చేసేందుకు తమకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని ప్రధాన మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కాగా.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాల్గో టెర్మినల్‌గా చర్లపల్లి రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. ఆరున్నరేళ్ల కాల వ్యవధిలో దాదాపు రూ.428 కోట్లతో నిర్మితమైన ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే శివారు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది. అలాగే జనవరి 7 నుంచి సికింద్రాబాద్–సిర్పూర్ కాగజ్‌నగర్– సికింద్రాబాద్ (12757–12758), గుంటూరు– సికింద్రాబాద్– గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201–17202), సికింద్రాబాద్– సిర్పూర్ కాగజ్‌నగర్– సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233–17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603–12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్– సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589–12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

# రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు

ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం అని అన్నారు. ఇకపోతే ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 'పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం అని అన్నారు. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం అన్నారు. రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిపొంగులేటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు అందిస్తాం. భూమిలేని అర్హులైన పేదలకు ఏటా రూ.12వేలు ఇస్తాం. బీఆర్‌ఎస్ చీఫ్ కేసీఆర్ ఒకవేళ 200 ఎకరాలు సాగు చేస్తే ఆయనకూ రైతు భరోసా ఇస్తాం. 25 లక్షల మంది అన్నదాతలకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం అన్నారు. సన్న వడ్లు పండించిన రైతన్నలకు రూ.500 బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం పదేళ్లలో మర్చిపోయిన రేషన్ కార్డులను మేము ఇవ్వబోతున్నాం. ప్రజలు ఇందిరమ్మ రాజ్యంలో ఏం కోరుకున్నారో అవన్నీ నెరవేరుతాయి. పేదోడి సొమ్ము విదేశాలకు పంపించిన అక్రమార్కుడిపై చట్టప్రకారం కేసులు పెడితే ప్రతిపక్షాలు రౌడీల్లా ప్రవర్తిస్తున్నాయి. ప్రతిపక్షాల చిల్లర మాటలకు మా అభివృద్ధి పనులే సమాధానం చెప్తాయని అన్నారు.

## మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

ఓవైసీతో కూడా కలుస్తానని అన్నారు. ఆరాంఘర్–జూపార్క్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీనికి దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా.. అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం మోడీని అనేక విసయాలు కోరామని అన్నారు. తాను ఎంపిగా ఉన్నప్పుడే చర్లపల్లి విస్తరణకు పట్టుబట్టానని అన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో ఇవ్వాలని ప్రధానిని కోరామని అన్నారు. అభివృద్ధి కోసం ఎవరితోనైనా పోరాడుతామని అన్నారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించారని.. ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకున్నట్లు వెల్లడించారు. మనకు మనమే సాటి అని చెప్పుకోవడానికి ఇదొక్కటి చాలు అనితెలిపారు. 'హైదరాబాద్ నగర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. మెట్రో రైలు, రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రాధాన్యతగా పెట్టుకున్నాం. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సీవరేజ్ పనులు ప్రారంభించాం. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నిజాం కాలంలో కాలంలో నిర్మించిన ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి తాగునీటి సమస్యలు లేకుండా చేశారు. హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేది. నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ నగరంగా ఉండేది. చిన్న వర్షం వచ్చినా ట్రాఫిక్, వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడింది. అక్బరుద్దీన్ చిన్నప్పటి స్నేహితుడు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తాయి. చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ ప్రారంభ సమయంలో మోడీతో మాట్లాడాను. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం సహకరించాలని కోరాం. ప్రధాని, మేము వేర్వేరు పార్టీల్లో ఉన్న కూడా నగర అభివృద్ధి కోసం, పనుల కోసం మాట్లాడాను. రీజినల్ రింగ్ రోడ్ ఏర్పడితే మరింత డెవలప్ అవుతుంది. రీజినల్ రింగ్ రోడ్‌కు కలిపి రీజినల్ రింగ్ రైల్ కూడా కావాలని ప్రధాని కోరాను.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. 'మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తాం. ఓల్డ్ సిటి అభివృద్ధికి అక్బరుద్దీన్ అడిగిన పనులన్నింటికీ డబ్బులు మంజూరు చేసే బాధ్యత నాది. ఓల్డ్ సిటీలో గల్లీ గల్లీ నాకు తెలుసు. ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం శంషాబాద్‌కు మెట్రో రైలును గచ్చిబౌలి నుంచి తీసుకువెళ్లాలని ప్రతిపాదించింది.. కానీ మేము ఓల్డ్ సిటీ నుంచి మెట్రో శంషాబాద్‌కు తీసుకెళ్తున్నాం.' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యమ్రంలో మంత్రి శ్రీదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అనగానే అందరికి ముందుగా ఓల్డ్ సిటీ గుర్తుకు వస్తుందని.. ఆ తరువాతే సైబరాబాద్ ఇతర ప్రాంతాలు గుర్తుకు వస్తాయన్నారు. మేము నిర్మించిన ఫ్లై ఓవర్ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నాడని కొందరు బీఆర్‌ఎస్ వాళ్లు అంటున్నారు.. కానీ మేము వచ్చిన తరువాతే సరైన సమయానికి నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేశామని కౌంటర్ ఇచ్చారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

# ప్రారంభమైన చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్ స్టేషన్

(మొదటి పేజీ తరువాయి..)

ఖర్చు చేశారు. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే రూ.5 వేల 336 వేల కోట్లు తెలంగాణలో రైల్వేలకు కేటాయించారు. రాష్ట్ర చరిత్రలో బహుశా ఇంత పెద్ద మొత్తంలో నిధులను కూడా ఎన్నడూ కేటాయించలేదు. దటీజ్ మోదీ. మొన్నా మధ్య సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను చూసి ఆశ్చర్యపోయా. 720 కోట్లతో సికింద్రాబాద్ స్టేషన్ ను వరల్డ్ క్లాస్ సేవలందించేలా అద్భుతంగా నిర్మిస్తున్నరు. అట్లాగే 350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్ రూపు రేఖలు మారుస్తున్నరు. ఇవే గాకుండా "అమృత్ భారత్" పథకం కింద రాష్ట్రంలోని దాదాపు 40 రైల్వే రైల్వే స్టేషన్లను దాదాపు 2 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నరు. మా కరీంనగర్ రైల్వే స్టేషన్ కు వెళితే ఆ స్టేషన్ రూపురేఖలే మారిపోయినయ్. అద్భుతంగా ఆధునీకరిస్తున్నరు. అట్లాగే మన రాష్ట్రం నుండే 5 వందే భారత్ ట్రెయిన్లు నడుస్తున్నయ్...ఈ ట్రైన్లలో వెళ్లే వారు





తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు వెళుతూ, అద్భుతమైన సౌకర్యాలను ఆస్వాదిస్తున్నారు.

ఇయాళ మన వందేభారత్ ట్రైయిన్లను చూసి ఇట్లాంటి వరల్డ్ క్లాస్ స్థాయి రైల్వే స్టేషన్లను చూసి ఔరా ...శభాష్ అంటూ మాట్లాడుకునే పరిస్థితి వచ్చిందంటే అది మోదీగారి చలువే.

చర్లపల్లి టెర్మినల్ కోసం ఎన్వీ ఎస్ ఎస్ ప్రభాకర్ చేసిన కృషి గుర్తుకొస్తోంది.

హైదరాబాద్ లో రోజురోజుకూ పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీ, గూడ్స్ ట్రైన్ల రద్దీ, ప్రజల అవసరాలను ద్రుష్టిలో ఉంచుకుని ఈ చర్లపల్లిలో ఇయాళ్టి నుండి నూతన రైల్వే టెర్మినల్ సేవలు అందుబాటులోకి తీసుకువస్తుండటం చాలా ఆనందంగా ఉంది. ఈ రైల్వే స్టేషన్ నిర్మాణాన్ని, అందిస్తున్న సేవలను చూస్తుంటే ఎయిర్ పోర్ట్ సేవలను తలపిస్తోంది.

దాదాపు 430 కోట్ల రూపాయల తో నిర్మించిన ఈ రైల్వే టెర్మినల్ అద్భుతంగా ఉంది. నాకు తెలిసి స్వాతంత్ర్యం వచ్చాక తెలంగాణలో కొత్తగా నిర్మించిన మొట్టమొదటి రైల్వే టెర్మినల్ కూడా ఇదేనేమో.

ఈ చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైతే సుమారు 50 వేల మందికి పైగా ప్రయాణికులకు ట్రాఫిక్ భారం తగ్గే అవకాశముంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి వారికి విముక్తి కలుగుతుంది. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఈ కొత్త టెర్మినల్ రాకతో సికింద్రబాద్, నాంపల్లి, కాచిగూడ స్టేషన్ లపై ఒత్తిడి చాలా మేరకు తగ్గనుంది. బాగుంది. ఈ టెర్మినల్ లో ప్రయాణికుల కోసం అత్యాధునిక సేవలతో నిర్మించిన ఏసీ వెయిటింగ్ హాళ్లు, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లను చూస్తుంటే ముచ్చటేస్తోంది.

ఇవన్నీ ఎందుకంటే.... ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితేనే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడతుంది. అమెరికాలాంటి దేశంలో కూడా మొదట ఈ మూడు రంగాలను అభివృద్ధి చేసిన తరువాతే ఆ దేశం ఆర్థికంగా పరుగులు పెట్టి అగ్రదేశంగా మారింది. దురుద్రుష్టమేందంటే... ఈ మూడు రంగాలు గతంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైనయ్. బీజేపీ తొలిసారి అధికారంలోకి వచ్చాక వాజ్ పేయి గారి ఆధ్వర్యంలో స్వర్ణ చతుర్భుజీ పేరుతో జాతీయ రహదారుల విస్తరణకు శ్రీకారం చుడితే... మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారి సారథ్యంలో రోడ్లు, రైల్వే, ఏవియేషన్ రంగాలపై ప్రత్యేక ద్రుష్టి పెట్టి మౌలిక సదుపాయలు కల్పించేందుకు అత్యధిక నిధులను ఖర్చు చేస్తూ.. అభివ్రుద్ధి వైపు పరుగులు తీయిస్తున్నారు.

మోదీ సారథ్యంలో గత పదేళ్లలోనే తెలంగాణలో రోడ్ల నిర్మాణం కోసం లక్ష కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశారంటే అర్థం చేసుకోండి. మోదీగారి విజన్, గడ్కరీ గారి చొరవవల్ల ఇయాళ తెలంగాణలోని జాతీయ రహదారులన్నీ అద్భుతంగా విస్తరిస్తున్నరు. తెలంగాణలోని ఏ మూలకైనా రెండు, మూడు గంటల్లోనే రయ్ రయ్ మంటూ ఎలాంటి ఇబ్బంది లేకుండా గమ్యస్థానానికి చేరుకునే అవకాశం ఏర్పడింది. అందులో భాగంగా గత 10 సంవత్సరాల్లో దక్షిణ మధ్య రైల్వే (SCR) తెలంగాణలో అద్భుతమైన విజయాలు సాధించిది. తెలంగాణలో రైల్వే మౌలిక వసతులు మరియు నెట్‌వర్క్ అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది. తెలంగాణలో 32 వేల 946 కోట్ల వ్యయంతో మొత్తం 20కి పైగా ప్రాజెక్టులు 2,298 కిలోమీటర్ల మేర పనులను కొనసాగిస్తున్నారు. ఎన్నాళ్లుగానో వేచి చూస్తున్న మనోహరాబాద్ ౹ కొత్తపల్లి ప్రాజెక్ట్ పనులు వేగంగా జరుగుతున్నయ్. ఇప్పటికే మనోహర్ బాద్ ౹ సిద్దిపేట వరకు మొత్తం 76 కిలోమీటర్ల మార్గాన్ని 2023 అక్టోబర్‌లోనే ప్రధాన మంత్రి చేతుల మీదుగా జాతికి అంకితం చేసినం. మిగిలిన దశల్లో కూడా పనుల్లో వేగం పెరిగింది. సిద్ధిపేట – సిరిసిల్ల మార్గంపై పనులను ఈ సంవత్సరంలో పూర్తి చేసే దిశగా కొనసాగుతున్నయ్. అట్లాగే మోదీ గారి హయాంలో 2 వేల 909 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న కాజీపేట్ - బల్లార్షా 3 లైన్ ప్రాజెక్ట్ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నయ్. వచ్చే ఏడాది నాటికి ఈ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నరు. ఈ సందర్భంగా నేను చెప్పేదొక్కటే.... అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తో సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా వుంది. ఈ విషయంలో కలిసి పనిచేసి రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసుకుందాం.

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు ముగింపు పలకండి

(మొదటి పేజీ తరువాయి..)

వాటిలో న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సూచించారు. సమగ్ర శిక్షా అభియాన్ రాష్ట్ర నాయకులు పలువురు సోమవారం రోజున మధ్యాహ్నం హైదరాబాద్ లోని చర్లపల్లిలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసి తమ సమస్యలను విన్నవిస్తూ వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 19,600 మంది ఉద్యోగులు సమగ్ర శిక్షా అభియాన్ లో కాంట్రాక్ట్ పద్ధతిన దాదాపు 20 ఏళ్లుగా పనిచేస్తున్నారని, వీరికి కనీస వేతనాలను అమలు చేయడం లేదని వాపోయారు. హెల్త్ కార్డులకు నోచుకోలేదని, ఉద్యోగులు చనిపోతే కనీసం ఆర్థిక సాయం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతోపాటు తమ సమస్యలను పరిష్కరిస్తామని గత అసెంబ్లీ ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్ష హెూదాలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయడం లేదని పేర్కొన్నారు. తాము సమ్మె చేపట్టి ఇవాల్టికి 28 రోజులు పూర్తయినా చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప సమస్యలను పరిష్కరించడం లేదని వాపోయారు. ఉద్యోగాల రెగ్యులరైజ్ సాధ్యం కాని పక్షంలో కనీసం తమ కేడర్ ఆధారంగా స్కేల్ ను అమలు చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇకనైనా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అప్పటివరకు పే-స్కేల్స్ ఇవ్వాలని, ఆరోగ్య బీమా సౌకర్యం రూ.10 లక్షలు కల్పించాలని, రిటైరైన ఉద్యోగులకు రూ.25 లక్షలు బెనిఫిట్స్ క్రింద ఇవ్వాలని, ప్రభుత్వ విద్యా శాఖ నియామకాలలో వెయిటేజి కల్పించాలని, పిటిఐలకు 12 నెలల వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు మద్దతు ప్రకటించారు. సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు సహా వివిధ వర్గాల ప్రజలకు గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలు అమలయ్యేదాకా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. సర్వశిక్షా అభియాన్ కార్యక్రమాల అమలు కోసం కేంద్రం తన వాటా కింద 60 శాతం నిధులను ఎప్పటికప్పుడు మంజూరు చేస్తోందని, రాష్ట్ర వాటా సక్రమంగా విడుదల చేయడం లేదని పేర్కొన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేస్తున్న సమ్మె వల్ల పేద విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టిలోఉంచుకోవాలని కోరారు. ఇంకా ఆలస్యం చేయకుండా తక్షణమే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సూచించారు.

# బిఆర్ఎస్ శకం ముగిసింది

చెప్పారు. ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారన్నారు. తండ్రీకొడుకులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవ్వరూ ఉండరని పేర్కొన్నారు. దొరికిపోయిన దొంగ కేటీఆర్ అని.. ఆయన జైలుకు పోక తప్పదని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో దోపిడీకి అసలు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వారికి శిక్ష తప్పదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో పెద్ద క్రైమ్ చేశారని.. కేసీఆర్ చేసిన విధ్వంసాన్ని పూడ్చేపనిలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. అధికారం కోల్పోయిన అక్కసుతో దారుణంగా మాట్లాడుతున్నారు. ఒక్క కుర్చీ కోసం ముగ్గురు కొట్లాడుతున్నారు. అధ్యక్ష పదవి కోసం ఆ ముగ్గురు పోటీ పడుతున్నారు. హరీశ్ రావు వేరే పార్టీ చూసుకోవాల్సిందే. ఈ–కారు రేస్‌లో కేటీఆర్ అడ్డంగా దొరికారు. పనికి రాని కేసు అంటూనే కేటీఆర్ ఎందుకు బయపడుతున్నారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు. ప్రపంచంలోనే అత్యంత ప్రజా ధనం దుర్వినియోగం, దోపిడీ చేసిన కుటుంబం కేసీఆర్ కుటుంబం. వాళ్ల పాలనలో దోపిడీ లేని రంగం లేదు. ఫాంహౌస్‌కు పరిమితం అయినా కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా అవసరమా.. బీజేపీ మతం పేరిట ఓట్లు అడుగుతుంది. కులం, మతం పేరిట ఓట్లు అడగడం వల్ల రాబోయే తరాలు ఇబ్బంది పడతారు.' అని మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## మెటానిమో వైరస్ కేసులతో ఎపి అప్రమత్తం

**వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**అమరావతి,జనవరి6( వెలుతురు):**

కర్ణాటక, గుజరాత్‌లో హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు బయటపడిన నేపథ్యంలో అప్రమత్తమైనట్లు ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రానికి వైరస్ వల్ల ఎలాంటి ముప్పు లేదని ఇప్పటికే ఐసీఎంఆర్ ప్రకటించిందని స్పష్టం చేశారు.

నూతన వైరస్‌పై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. కావాల్సిన వైద్య పరికరాలను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. 'పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌లను కూడా సిద్ధంగా ఉంచాం. యాంటీ డ్రగ్ డోస్ మందులను సిద్ధం చేస్తున్నాం. రాష్ట్రంలో నూతన ప్రొటోకాల్ అమలు చేస్తున్నాం' అని మంత్రి వెల్లడించారు.

# తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం

ప్రవర్తిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో భారత రాజ్యాంగం నడుస్తుందా లేదా రేవంత్ రాజ్యాంగం నడుస్తుందా అని ప్రశ్నించారు. ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో ఏసీపీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. అయితే లీగల్ టీమ్‌తో రావడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన పోలీసులు కేటీఆర్‌ను రోడ్డుపైనే అడ్డుకున్నారు. సుమారు 45 నిమిషాలపాటు అక్కడే ఉంచారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా లాయర్‌ను నాతో రావద్దని చెబుతున్నారు. నా లాయర్‌ను వెంటపెట్టుకుని విచారణకు వచ్చే అధికారం ఉందని అనుకుంటున్నా. భారత రాజ్యాంగం నడుస్తుందని అనుకుంటున్నా. కానీ తెలంగాణలో రేవంత్ రెడ్డి రాజ్యాంగమే నడుస్తుందని వాళ్లు అంటున్నారు. గతంలో తమ పార్టీ నాయకుడు పట్నం నరేందర్ రెడ్డిని విచారణ పేరుతో పిలిచి అసత్యాలతో కూడిన ఒక స్టేట్‌మెంట్‌ను మీడియాకి ఇచ్చారు. అదేవిధంగా ఇప్పుడు కూడా చేసే అవకాశం ఉంది. పోలీసులు నమ్మను. రాజమౌళి కంటే బాగా పోలీసులు స్క్రిప్టులు రాస్తున్నారు. హైకోర్టులో తీర్పు రిజర్వ్ చేశాక నన్ను విచారణకు పిలవాల్సిన అవసరం లేదు. అయినా ఇవాళ ఏసీబీ ఆఫీస్‌కు రమ్మన్నారు. నన్ను అడుగుతున్న సమాచారం మొత్తం ప్రభుత్వం వద్దే ఉంది. గతంలో ఒక మంత్రిగా ప్రభుత్వంలో నేను నిర్ణయం తీసుకున్నా. నావద్ద సమాచారం ఉందని అపోహ పడుతున్నారు. అపోహ పడుతున్న సమాచారం అంతా ప్రభుత్వం వద్దే ఉంది. నా వాదన ఇప్పటికే కోర్టులో చెప్పా. కోర్టు తీర్పు రిజర్వు చేసింది. హైకోర్టు, చట్టాలు, రాజ్యాంగంపై గౌరవంతో ఏసీబీ ఆఫీసుకు వచ్చానని అన్నారు. అయినా తన వెంట న్యాయవాదులు ఉంటే ఈ ప్రభుత్వానికి సమస్య ఏంటో చెప్పాలి. లేదా ఒక పౌరుడిగా తనకు న్యాయవాదుల సహకారం తీసుకునే హక్కు లేదనే విషయాన్ని రాతపూర్వకంగా రాసి ఇవ్వాలి. ప్రస్తుతం విచారణ పేరుతో నన్ను ఇక్కడికి పిలిచి? నా ఇంటి పైన దాడులు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ దాడుల్లో రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏదైనా చట్ట వ్యతిరేకమైన వస్తువులను ఉంచే కుట్ర కూడా జరుగుతుంది. ఎన్ని దాడులు చేసినా, ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా ప్రభుత్వ వ్యతిరేక పోరాటం ఆపేది లేదు. రేవంత్ రెడ్డి నిన్న రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా కోత విధించి చేసిన ద్రోహం



నుంచి ప్రజల దృష్టి మరలించేందుకే ఈ కుట్ర. ప్రజాక్షేత్రంలో రేవంత్‌ను వదిలే ప్రసక్తే లేదు. ఎన్ని రకాల అటెన్షన్ డైవర్షన్లు చేసిన కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేసేదాకా వదిలిపెట్టేది లేదు. నాకు ఏసీబీ ఇచ్చిన నోటీసులకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చేందుకు వచ్చాను . అయితే కనీసం లోపలికి వెళ్లేందుకు కూడా పోలీసులు అడ్డుకుంటున్నారు. కాగా, లాయర్‌తో విచారణకు హాజరు కావడానికి పోలీసులు అనుమతించకపోవడంతో అక్కడి నుంచి కేటీఆర్ వెనుతిరిగారు. తన స్పందనను రోడ్డుపైనే ఏసీబీ అధికారులకు అందించారు.

## AIITA సంగారెడ్డి జిల్లా యూనిట్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 06:**
2025 సంవత్సరానికి సంబంధించిన AIITA సంగారెడ్డి జిల్లా యూనిట్ క్యాలెండర్‌ను జహీరాబాద్ మండల విద్యాధికారి ఎస్. బస్వరాజ్, మొగడం పల్లి మండల విద్యాధికారి మహ్మద్ జాఫర్ అలీ సమక్షంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాను సింగ్ రాథోడ్, గజిటెడ్ హెచ్ ఎం, జిహెచ్ఎస్, రంజోల్, పివిఎన్ మూర్తి, గజిటెడ్ హెచ్ ఎం, జిహెచ్ఎస్, కసాబ్ గల్లీ, జహీరాబాద్, మొహమ్మద్ సలావుద్దీన్, మొహద్ మొయినుద్దీన్, మొహమ్మద్ ఇర్షాద్, మహమ్మద్ ఖైసెర్ ఘోరీ, ఎస్కె వలి, సయ్యద్ హాఫీజ్ అలీ, ఎమ్‌డి. ఇర్ఫాన్, ఎండీ. రిజవాన్, ఎండీ. సుల్తాన్ అజాం, అబ్దుల్ మజీద్, నాగరాజ్ , నర్సిములు, సయ్యద్ రవూఫ్, ఎండీ. ఇక్బాల్ సయ్యద్ అజరుద్దీన్ , అబ్దుల్ ఖయ్యూమ్, ఉబైద్ పటేల్, వహాబిద్దీన్, యాదుల్లా, ఖాజా నిజాముద్దీన్ , సయ్యద్ హాఫీజ్ అలీ జనరల్ సెక్రటరీ ప్రెసిడెంట్ AIITA జహీరాబాద్ వారందరు ప్రముఖులందరికీ స్వాగతం పలికి ధన్యవాదాలు తెలియజేశారు.

## అన్నదాతల పట్ల మొసలి కన్నీరు కారుస్తున కాంగ్రెస్ సర్కార్

- రైతు భరోసాకై రైతులు దరఖాస్తులు పెట్టుకోవాలని చెప్పడం మోసపురిత కుట్ర..
- రైతులకు ఏడాదికి రూ.15000 చెల్లించాలని డిమాండ్...
- మాజీ టీఎస్ఎస్ సిసిడిసి చైర్మన్ వై. నరోత్తమ్...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 06:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులకు ఎకరాకు రైతు భరోసా పేరుతో రూ.15000,లు ఇస్తామని చెప్పి వాగ్దానం చేసి ఓట్లు వేయించుకొని ఎన్నికల్లో గెలిచి ఆదికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఏడాది కాలంగా రైతులకు పెట్టుబడి సహాయం అందించింది లేదని టీఎస్ఎస్ సిసిడిసి మాజీ చైర్మన్ వై. నరోత్తమ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం కాకుండా మాట తప్పుతూ ప్రస్తుతం రూ.15000 లు కాకుండా రూ.12000 లు ఇస్తామని చెప్పడం ఇది పూర్తిగా రైతులను ద్రోహం చేయడమే అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ కూడా చెప్పిన ప్రకారం రైతులందరికీ చేయలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులు రైతు భరోసా కొరకు దరఖాస్తులు పెట్టుకోవాలని చెప్పడం కూడ మోసపురిత కుట్ర కేవలం రైతుల సంఖ్యను కుదించడానికే ఇదో కొత్తనాటకమని అన్నారు. ఇప్పటికే ఏడాదికాలంగా రైతులకు పెట్టుబడి సహాయం ఇవ్వనే లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఏడాది కాలం ఇవ్వాల్సిన రైతు భరోసా బకాయలను వెంటనే చెల్లిస్తూ రైతులకు ఏడాదికి రూ.15000 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది

### - జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు జనవరి 06:**
సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు సూచించారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ మండలానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదల అయిన 82 వేల విలువ గల చెక్కులను జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పిఏసిఎస్ చైర్మన్ మచెందర్ లతో కలిసి అందజేశారు. గ్రామాలవారీగా ఈ రోజు చెక్కులు అందుకున్న వారి వివరాలు: 1.ఖాసీం పూర్ గ్రామానికి చెందిన నర్సింహా రెడ్డికి 60 వేల రూపాయలు, 2.హుగ్గేల్లి గ్రామానికి చెందిన ఈరన్నకి 22 వేల రూపాయలు ఉన్నాయి. ఈ సందర్భంగా చెక్కులు అందుకొన్న లబ్దిదారులు ఎమ్మెల్యే మాణిక్ రావుకు,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులుకి, బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, మాజీ ఎంపీటీసీ రాములు, మల్చేల్మా గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు ఆనందం, పిజి శంకర్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గోదాదేవి సారే మహోత్సవ వేడుకలు...



**కూకట్ పల్లి జనవరి 6 వెలుతురు:**
కూకట్ పల్లి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గోదాదేవి అమ్మవారికి సారే సమర్పణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సతీమణి మాధవరం లక్ష్మీబాయి తో కలిసి కార్పోరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అమ్మవారికి సారే సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి సారే సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# ఏసీబీ ఆఫీస్ లోకి వెళ్లకుండానే వెను తిరిగిన కేటీఆర్

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 6:**
కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా పెట్టిన ఫార్ములా-ఈ కేస్ విచారణ కోసం వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏసీబీ కార్యాలయంలోకి రాకుండా అడ్డుకున్న ఏసీబీ అధికారులు దింతో రోడ్డుపైనే తాను ఇవ్వాలనుకున్న రాతపూర్వక స్పందనను ఏసీబీ అధికారులకు అందించిన కేటీఆర్ ఈ అంశంలో తనకు రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా తన హక్కుల మేరకు చట్టాన్ని గౌరవించే ఒక పౌరుడిగా పూర్తిగా సహకరిస్తానని కేటీఆర్ చెప్పారు, హైకోర్టు తీర్పు అనంతరం చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించిన కేటీఆర్.రెండవ తేదీన తనకు ఏసీబీ ఇచ్చిన నోటీసుకి రాతపూర్వకంగా స్పందించిన కేటీఆర్ డిసెంబర్ 18వ తేదీన తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను హైకోర్టులో సవాలు చేసిన అంశాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించిన కేటీఆర్ డిసెంబర్ 31వ తేదీన తుది వాదనలు ముగిసిన ఈ అంశంలో హైకోర్టు తన తీర్పును రిజర్వు చేసిందని కేటీఆర్ తెలిపారు, ఇదే కేసులో ఏసీబీ కూడా ప్రతివాదిగా ఉన్నారని ఈ అంశంలో సుదీర్ఘమైన వాదనలను వినిపించిన ఏసీబీ అని గుర్తు చేసిన కేటీఆర్ హైకోర్టు తన తీర్పును రిజర్వ్ చేసి ఏ క్షణమైనా తీర్పును ప్రకటించే అవకాశం ఉన్న సందర్భంలో తనకు ఏసీబీ నోటీసు ఇచ్చిందన్న కేటీఆర్ ఈ సందర్భంగా కౌంటర్



ఇచ్చారు, మొన్న ఏసీబీ తనకు ఇచ్చిన నోటీసులో 6 వ తేదీన సమాచారం అందించాలని, సమాచారంతోపాటు, డాక్యుమెంట్లను అందివ్వాలని కోరిన ఏసీబీ నోటీసులను కేటీఆర్ ప్రస్తావించారు,అయితే తనకు ఏ అంశాల పైన సమాచారం కావాలో అన్న విషయాన్ని ఏసీబీ నోటీసులో స్పష్టంగా ప్రస్తావించలేదన్న కేటీఆర్ వివరణ ఇచ్చారు, దీంతోపాటు ఏయే అంశాలు తాలూకు డాక్యుమెంట్లు అడుగుతున్నారో కూడా నోటీసులో తెలపలేదన్న కేటీఆర్ తెలిపారు,

# జహీరాబాద్ లో ఉత్సాహంగా జరుగుతున్న ఖిజర్ యాప్పై - 3 గోల్డ్ కప్ క్రికెట్ పోటీలు..

- మొదటి మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికైన బళ్లారి సీసీ ప్లేయర్ ప్రతిక్ రెడ్డి...
- రెండవ మ్యాచ్ లో మ్యాన్ అఫ్ ది మ్యాచ్ గా ఎంపికైన రాయల్ కార్స్ రవితేజ..
- ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుభాష్ రాథోడ్..
- ఝరాసంగం మండల ఆర్ డబ్ల్యూ ఎస్ అసిస్టెంట్ ఇంజినియర్ సృజన్ చక్రవర్తి..



**జహీరాబాద్ వెలుతురు జనవరి 06:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో సోమవారం నాడు ఖిజర్ యప్పై గోల్డ్ కప్ క్రికెట్ పోటీల్లో భాగంగా రెండు లీగ్ మ్యాచులు జరిగాయి. ఝరాసంగం మండల ఆర్ డబ్ల్యూ ఎస్ అసిస్టెంట్ ఇంజినియర్ సృజన్ చక్రవర్తి, స్థానిక కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుభాష్ రాథోడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతచక్కటి టొర్ని నిర్వహించి కులమతాలకు అతీతంగా క్రీడలు నిర్వహించి స్థానిక యువతను దేశం నలుములల నుంచి క్రీడాకారులను పరిచయం చేసి స్థానిక యువకులను క్రికెట్ పై మక్కువ పెరిగే విదంగా ఖిజర్ యప్పై చొరవ చూపడం అభినందనీయం అని అన్నారు. క్రీడలతో శారీరక ధ్రుడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి గెలుపునకు నాంది కావాలన్నారు.ఈ సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. రెండవ రోజు ప్రథమ పోటీలో టిహెచ్ఆర్ సిద్దిపేట మరియు మ్యాక్ బళ్లారి సీసీ జట్ల మద్య జరిగిన పోటీల్లో టాస్ గెలిచి టిహెచ్ఆర్ సీసీ బ్యాటింగ్ ఎంచుకోగా టీహెచ్ఆర్ జట్టు నిర్ణిత 20 ఓవర్లలో అలౌట్ అయ్యి 138 పరుగులు చేయగా 139 పరుగుల లక్ష్యంతో బరిలోకి బళ్లారి సీసీ 13 ఓవర్లలో 3 వికెట్ల నష్టనికి 140 పరుగులు చేయడంతో బళ్లారి సీసీ విజయం సాధించి క్వార్టార్ ఫైనల్లో ప్రవేశించింది. ప్రతిక్ రెడ్డి 35 బంతుల్లో 100 పరుగులు చేసి సెంచరీ చేయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వెయ్యి రూపాయలతో పాటు ట్రాఫి దక్కింది. రెండవ పోటీలో రాయల్ కర్స్ మరియు నిజామాబాద్ జట్ల మధ్య జరిగిన పోరులో నిజామాబాద్ సీసీ టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తూ నిర్ణిత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టనికి 140 పరుగులు చేయడంతో 141 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రాయల్ కార్స్ 14.3 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేయడంతో నిజామాబాద్ సీసీపై రాయల్ కార్స్ విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. రవితేజకు ముఖ్య అతిధి సృజన్ చక్రవర్తి చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదు, ట్రాఫీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ గుప్త, అదం యప్పై, అబుద్ యప్పై, తహ యప్పై, నిర్వాహక కమిటీ అధ్యక్షుడు సంతోష్ గుప్త, జ్యోతి పందల్, తులసీదాస్ గుప్త, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ, మొహమ్మద్ షోయబ్, మొహమ్మద్ ఫెరోజ్, మీడియా ఇంచార్జ్ సయ్యద్ మహెబూబ్ అలీ, మెయిన్, రాకేష్ పబ్బతి, తదితరులు పాల్గొన్నారు.



## అందరికీ 'వేదం ' అభినందనీయం...!

- పారిశ్రామికవేత్త కె.ప్రసాద్ రెడ్డి
- కుంభమేళకు రూ.50 వేల విరాళం
- దత్తగిరిలో ప్రత్యేక పూజలు
- ఘనంగా స్వాగతం పలికిన అర్చకులు



**జహీరాబాద్ వెలుతురు జనవరి 06:**
అన్ని వర్గాల వారికి వేదం ఉచితంగా నేర్పించడం,వేద పాఠశాల కొనసాగించడం అభినందనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెంట జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు ముల్తాని,కాంగ్రెస్ పార్టీ కోహీర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాథోడ్ వినోద్ కుమార్,తో కలిసి ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి క్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి ఆలయ అర్చకులు వైదిక పాఠశాల విద్యార్థులు రాజగోపురం వద్ద వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఆశ్రమంలోని జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళ హారతి నిర్వహించారు.ఆశ్రమం తరపున ప్రయాగ కుంభమేళకు వెళుతున్న సందర్భంగా అన్నదానం కొరకు రూ. 50 వేల చెక్కును ఆశ్రమ పీఠాధిపతికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఆశ్రమంలోని వైదిక పాఠశాలలో విద్యార్థులను అర్చకులగా తీర్చిదిద్దుతుండడం అభినందనీయమని కొనియాడారు. వారికి ఆశ్రమ పీఠాధిపతులు మాతృశ్రీ అనసూయ మాత,శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్,సిద్దేశ్వర స్వామి పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.





## నియోజకవర్గ అభివృద్ధి పై ప్రభుత్వ వివిధ శాఖల అధికారులతో ఎంపీ సమీక్షా సమావేశం...

- పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి..

**జహీరాబాద్ వెలుతురు జనవరి 06:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఎంపీ క్యాంపు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధి పై ప్రభుత్వ వివిధ శాఖల అధికారులతో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్డీవో, వివిధ శాఖల అధికారులు, యంపిడిఓలు, ఎమ్మార్వో లు, మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## లౌకికరాజ్యంలో పండుగలు ఎంతో ముఖ్యం !

లౌకికరాజ్యంలో పండుగలు ఎంతో కీలకంగా మారాయి. సుమారు 141 కోట్ల జనాభా గల భారతదేశం వంటి అతిపెద్ద దేశంలో లౌకికరాజ్యం సక్రమంగా నిలపడాలంటే పండుగలకు అధిక ప్రాధాన్యం ఇవ్వటం తప్పదు. స్వాతంత్ర్యం రాకమునపు కూడా భారతదేశాన్ని పాలించిన అనేక రాజులు, ఏకచక్రాధిపతులు కూడా పండుగలకు కొన్ని ఆంక్షలతో కూడిన అనుమతులు ఇచ్చేవారు. అప్పుడు లౌకికరాజ్యం లేదుకనుక నడిపోయింది. కానీ నేటి స్వాతంత్ర్య అనంతరం భారత్ అతిపెద్ద లౌకికరాజ్యంగా అవతరించింది. ఇందులో అనేక మతాలు, అనేక సంస్కృతులు మిళితమై ఉన్నాయి. అందుకనే ఏ పార్టీ పాలనలో ఉన్నా వారివారి మతాలకు సంబంధించిన పండగులకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ఎందుకంటే ఎక్కడైనా వారివారి మతాలకు సంబంధించిన పండుగలకు వారు స్వేచ్ఛగా నిర్వహించుకోలేరో అక్కడ లౌకిక రాజ్యం నిలపటానికే ఆస్కారమే లేదు. దీనిని గుర్తెరిన పాలకులు స్వాతంత్ర్యం అనంతరం ఎంతో జాగ్రత్తగా పండుగలకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ముఖ్యంగా భారత్ వంటి అతిపెద్ద దేశంంలో ప్రజలు కూడా కలిసిమెలిసి ఉంటున్నారంటే దానికి కూడా పండుగలే మరోకారణంగా చెప్పవచ్చు. హిందువులు, ముస్లిం, క్రైస్తవులు, బౌద్ధులు నిర్వహించుకునే వారివారి పండుగలే ఇతర మతస్తులు శుభాకాంక్షలు తెలపడటం, కలిసిమెలసి జరుపుకోవటం వల్ల ఇంత కాలంగా లౌకికరాజ్యంగా భారత్ నిలబడుతూ వస్తుంది. ఇందులో ఒక్క మతానికి సంబంధించిన పండుగలకు ప్రాధాన్యం ఇవ్వకున్నా, నిర్లక్ష్యం చేసినా అది లౌకికరాజ్యానికి బీటలు వారే పరిస్థితులు తీసుకొస్తుంది. ప్రపంచంలోని కొన్ని కొన్ని మతాలకు సంబంధించిన పండుగలకు కొన్ని ఆంక్షలు విధించారు. అప్పుడు ఆ దేశంలో ప్రజాస్వామ్యం నడుస్తున్నందన భావన మెల్లిగా సన్నగిల్లుతుంది. లౌకికరాజ్యంగా చెప్పబడదు. ముఖ్యంగా ముస్లిం పాలిత దేశాల్లో ఈవిధమైన ఆంక్షలు విధించడం వల్ల అక్కడ ప్రజాస్వామ్యానికి తీవ్ర భంగం వాటిల్లుతోంది. ఇక యూరపఁ లాంటి దేశంలోనూ అన్ని మతాలకు సంబంధించిన పండుగలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ వస్తున్నారు. అందుకనే రాజకీయ పార్టీలు కూడా ఇంతటి ప్రాధాన్యతమున్న పండగలను అవకాశంగా చేసుకొని వారి ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తుంటారు. ముఖ్యంగా మనదేశంలో కొన్ని పండుగలకు విగ్రహాలు కొనుగోలు చేసి ఇవ్వటం, ఇతర మతస్తులు నిర్వహించే పండుగలు దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం వంటివి కూడా చేస్తూ వస్తున్నారు. అయితే వారి ఉద్దేశం ఏదైనా పండుగలకు ప్రాధాన్యత ఇవ్వటం వల్ల ఇంత పెద్ద భారతదేశంలో ఐక్యతకు దారితీస్తుందనేది ఘంటాపథం చెప్పవచ్చు. పండుగలు మన పూర్వీకుల నుంచి ఆనవాయితీ వస్తున్నాయి, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని చెబుతున్నామనే తప్ప మన లాంటి అతి పెద్ద దేశంలో లౌకికరాజ్యం నిలపడటానికి అనేక కీలకం. అందుకే ఇంత పెద్దదేశంలో అన్ని మతాలవారు స్వేచ్ఛగా, హాయిగా జీవించగలుగుతున్నారు. ఎప్పుడైతే వారి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని అక్కడ పాలకులపై వ్యతిరేకత ఏర్పడి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలతో అట్టుడికి ప్రజాస్వామ్యానికి పెద్ద ఆటంకంగా మారుతుంది. ఇది పాలకులు గుర్తుపెట్టుకున్నంత వరకు లౌకికరాజ్యం సాఫీగా సాగుతుంది. ఇకవేళ ఎక్కడైనా ఆంక్షలు వంటివి విధించడం, ఏ ఇతర పండగలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వంటికి జరిగితే మాత్రం మెల్లిమెల్లిగా లౌకికరాజ్యానికి బీటలు పడి దారి కూలిపోయేంత వరకు దారితీస్తుంది.

# పేదరికంపై తప్పుడు అంచనాలు

- దేశంలో నాలుగో వంతు మంది పేదలే
- అమెరికా జనాభా కంటే మన దేశంలో పేదవారే అధికం
- నిగ్గు తేల్చిన అధ్యయనం



**న్యూఢిల్లీ,జనవరి 6( వెలుతురు) :** దేశంలో పేదరికం దాదాపు అంతరించిపోయిందంటూ కొన్ని ప్రభుత్వ సంస్థలు ఊదరగొడుతున్నాయని, కానీ వాస్తవాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని ఓ అధ్యయనం తేల్చింది. ప్రజల దృష్టిని మళ్లించడానికి ఇలాంటి అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆ అధ్యయనం తెలిపింది. సీఏ సేతు, ఎల్టీ అభినవ్ సూర్య, సీఏ రుతు సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం ఇటీవల ప్రచురిత మైంది. అధికారిక గణాంకాల ప్రకారం దేశంలో నాలుగో వంతు మంది ప్రజలు అంటే జనాభాలో 26.4 శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారని అధ్యయనం తెలిపింది. ఇది 2022-23లో నిర్వహించిన కుటుంబ వినియోగ వ్యయ సర్వే (హెచ్‌సీఈఎస్) నుండి తీసుకున్న సమాచారమేనని చెప్పింది. దేశంలో పేదరిక నిష్పత్తి ఐదు శాతం కంటే తక్కువగానే ఉన్నదంటూ నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం మాటలకు ఇది పూర్తి భిన్నం.

'వ్యవసాయ అధ్యయనాల సమీక్ష' పేరిట వచ్చిన సంపాదకీయం ఓ పత్రికలో ప్రచురితమైంది. దేశంలో పేదరికం ఏ మేరకు ఉన్నదన్న విషయంపై గత దశాబ్ద కాలంగా ప్రభుత్వం పెదవి విప్పడం లేదని ఆ సంపాదకీయం గుర్తు చేసింది. అందుకు రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. ఒకటి నాణ్యమైన సమాచారం అందుబాటులో లేకపోవడం. రెండోది పేదరికాన్ని లెక్కించే విధానంలో ప్రభుత్వం మార్పులు చేయడం. జీవన ప్రమాణాలకు సంబంధించిన వివిధ కోణాల నుండి పేదరికాన్ని లెక్కించడానికి వినియోగ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నారు. బెంగళూరులోని వ్యవసాయ అధ్యయనాల ఫౌండేషన్ ఆన్‌లైన్‌లో నిపుణులతో చర్చా గోష్టిని నిర్వహించింది. పేదరికాన్ని ఏదో ఒక పద్ధతిలో లెక్కించాల్సిన అవసరం ఉన్నదని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ మధురా సామినాథన్ చెప్పారు. పేదరికానికి సంబంధించిన చిట్టచివరి అధికారిక అంచనాలు 2013లో ప్రణాళికా సంఘం నుండి వెలువడ్డాయి. ప్రొఫెసర్ సురేష్ టెండుల్కర్ నేతృత్వంలోని నిపుణుల బృందం సిఫార్సు చేసిన దారిద్ర్య రేఖ ఆధారంగా ఆ అంచనాలను రూపొందించారు. కాగా దేశ జనాభాలో పేదలు గ్రామీణ ప్రాంతాలలో 25.7 శాతం, పట్టణ ప్రాంతాలలో 13.7 శాతం ఉన్నారని సంపాదకీయం తెలిపింది. యూపీఏ ప్రభుత్వం సి.రంగరాజన్ నేతృత్వంలో మరో నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది. టెండూల్కర్ బృందం సూచించిన దారిద్ర్యరేఖ కంటే రంగరాజన్ బృందం సూచించింది కొంచెం ఎక్కువగా ఉంది. మనుగడ కోసం ఆహార వస్తువులపై పెట్టే ఖర్చుతో పాటు కొన్ని అత్యవసర ఆహారేతర వస్తువులపై పెట్టే వ్యయాన్ని కూడా అది పరిగణనలోకి తీసుకుంది. 2011-12లో దేశ జనాభాలో గ్రామీణ ప్రాంతాలలో 30.9 శాతం, పట్టణ ప్రాంతాలలో 26.4 శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని నిపుణుల బృందం అంచనా వేసింది. అయితే ఈ అంచనాలను ప్రభుత్వం ఎన్నడూ అంగీకరించలేదు. 2011-12 నుండి 2024 ప్రారంభం వరకూ వినియోగ వ్యయంపై అధికారిక గణాంకాలేవీ విడుదల కాలేదు. 2022 ఆగస్ట్ నుండి 2023 జూలై వరకూ జరిపిన వినియోగ వ్యయ సర్వే వివరాలను గత సంవత్సరం విడుదల చేశారు. ఇటీవల నిర్వహించిన కుటుంబ వినియోగ వ్యయ సర్వే సమాచారాన్ని గతంలో జరిపిన సర్వేలు అందించిన సమాచారంతో పోల్చలేము. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. నమూనాల రూపకల్పనలో, ప్రశ్నావళిలో, సమాచార సేకరణలో అనుసరించిన పద్ధతులలోనూ మార్పులు చోటుచేసుకోవడమే దీనికి కారణం. తమ అధ్యయనం కారణంగా వెలుగు చూసిన విషయాలను పరిశీలిస్తే సిగ్గుచేటుగా ఉన్నాయని 'వ్యవసాయ అధ్యయనాల సమీక్ష' వ్యాఖ్యానించింది. 'దేశ జనాభాలో గ్రామీణ ప్రాంతాలలో 27.4 శాతం, పట్టణ ప్రాంతాలలో 23.7 శాతం మంది పేదలు ఉన్నరన్న అంచనా ప్రకారం గ్రామాలలో 246.7 మిలియన్లు, పట్టణాలలో 114.4 మిలియన్ల మంది పేదలు ఉన్నారని అర్ధమవుతోంది. మొత్తంగా చూస్తే 361 మిలియన్ల ప్రజలు రంగరాజన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ నిర్ధారించిన కనీస వ్యయాన్ని సైతం భరించే స్థితిలో లేరు. అమెరికా మొత్తం జనాభా కంటే మన దేశంలోని పేదలే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. జీడీపీ లేదా జాతీయాదాయాన్ని బట్టి చూస్తే ప్రపంచంలో భారత్ ఐదో స్థానంలో ఉంది. పేదరికంతో బాధపడుతున్న వారిని సంఖ్యాపరంగా చూస్తే ప్రపంచంలో మనదే మొదటి స్థానం. ఇది సిగ్గుచేటైన రికార్డు' అని ఆ అధ్యయనం వివరించింది. రంగరాజన్ కమిటీ ప్రతిపాదించిన పద్ధతిపై అధ్యయన రచయితలు దృష్టి సారించారు. దారిద్ర్యరేఖను లెక్కించడానికి దానినే ఉపయోగించారు. దేశంలో పేదరికంతో బాధపడుతున్న వారు జనాభాలో 26.4 శాతం ఉన్నారని తేల్చారు.

# భారత్‌లో ప్రవేశించిన హెచ్‌ఎంపీవీ

- రెండు కేసులు నమోదు... ధృవీకరించిన అధికారులు
- భయాందోళనలు ప్రజలు





**న్యూఢిల్లీ,జనవరి 6( వెలుతురు) :** కరోనా వైరస్‌కు పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో హ్యూమన్ మెటాప్న్యూ మోవైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. వైరస్ రోగులతో అక్కడి ఆసుపత్రులు, శ్మశానవాటికలు కిక్కిరిసిపోతున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా హెచ్‌ఎమ్‌పీవీ వైరస్ ఇతర దేశాలకు కూడా వ్యాపిస్తోంది. తాజాగా భారత్‌లో రెండు రెండు కేసులు వెలుగుచూశాయి. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ధృవీకరించింది. ఈ నేపథ్యంలో ఈ కొత్త వైరస్ లక్షణాలు, నివారణ చర్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. హ్యూమన్ మెటాన్యూమోవైరస్‌ను(హెచ్‌ఎంపీవీ) మొదట 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా ఈ వైరస్ కేసులు నమోదయ్యాయి.

**లక్షణాలు ఏంటి?**

హెచ్‌ఎంపీవీ వైరస్ సోకితే సాధారణంగా దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.

**ఎలా సోకుతుంది?**

దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుంపర్లు ద్వారా వైరస్ వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. వైరస్‌తో కలుషితమైన వస్తువులను తాకి, అవే చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకినా వైరస్ సోకుతుంది. ఎక్కువ ముప్పు ఎవరికి? పిల్లలు, వయోధికులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్‌ఎంపీవీ ముప్పు అధికం.

**హెచ్‌ఎంపీవీ ఎలా నివారించాలి?**

తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్ల పాటు చేతులను శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని ముట్టుకోవద్దు. అనారోగ్య లక్షణాలతో ఉన్న వారికి కొంచెం దూరంగా మసులుకోవాలి.

**తరచూ ముట్టుకునే వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.**

లక్షణాలు ఉన్నవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కు, నోరుకు టిష్యూ లేదా కర్చీఫ్‌ను అడ్డుపెట్టుకోవాలి. తరచూ కనీసం 20 సెకన్ల పాటు సబ్బు, నీటితో శుభ్రం చేసుకోవాలి. వ్యక్తిగత వస్తువులు ఇతరులు వినియోగించడానికి ఇవ్వొద్దు. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం అవడం మంచిది.

**హెచ్‌ఎంపీవీకి వ్యాక్సిన్ ఉందా?**

హెచ్‌ఎంపీవీ నివారణకు వ్యాక్సిన్ లేదు. వ్యాధి లక్షణాలను తగ్గించేందుకు, మరిన్ని సమస్యలు తలెత్తకుండా నివారణగా మాత్రమే వైద్య చికిత్సను అందిస్తున్నారు.

# ఇంజిన్‌లో మంటలు.. తప్పిన పెను ప్రమాదం




**న్యూఢిల్లీ,జనవరి 6( వెలుతురు) :** నేపాల్‌లో ఓ విమానానికి పెను ప్రమాదం తప్పింది. బుద్ధ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానంఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో విమానాన్ని కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. బుద్ధ ఎయిర్‌లైన్స్ విమానం సోమవారం సిబ్బంది సహా మొత్తం 76 మంది ప్రయాణికులతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి భద్రాపూర్‌కు బయల్దేరింది. అయితే, విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే సాంకేతిక సమస్య తలెత్తింది. ఎడమవైపు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన పైలట్ ఈ విషయాన్ని వెంటనే అధికారులకు తెలియజేశారు. అనంతరం విమానాన్ని త్రిభువన్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించి అక్కడ సేఫ్‌గా ల్యాండ్ చేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమస్యపై ఎయిర్‌లైన్స్ స్పందించింది. విమానం ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తినట్లు వివరించింది. 'ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని తిరిగి కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించాం. ఉదయం 11:15 గంటలకు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. మా సాంకేతిక బృందం ప్రస్తుతం విమానాన్ని తనిఖీ చేస్తోంది. మరో విమానంలో ప్రయాణికులను భద్రాపూర్‌కు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం' అని బుద్ధ ఎయిర్‌లైన్స్ ఎక్స్ వేదికగా తెలిపింది.

# టూరిస్టు వెహికల్ ముందు ఖడ్గమృగం

- పడిపోయిన తల్లీకూతురు



**న్యూఢిల్లీ,జనవరి 6( వెలుతురు) :** పార్క్‌లో సఫారీకి వెళ్లిన కొందరు టూరిస్ట్‌లకు భయంకరమైన అనుభవం ఎదురైంది. టూరిస్ట్ వెహికల్ నుంచి ప్రమాదవశాత్తూ తల్లీ కూతురు కిందపడిపోయారు. ఈ ఘటనలో వారిద్దరూ తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. అస్సాం రాష్ట్రంలోని కాజీరంగ్ నేషనల్ పార్క్‌లో ఎన్నో అడవి జంతువులుంటాయి. అందులో ముఖ్యంగా ఒక కొమ్ము కలిగిన ఖడ్గమృగాలు చాలా ప్రత్యేకం. దేశంలోకెల్లా ఈ ఖడ్గమృగాలు కాజీరంగ్ పార్క్ లో తప్ప మరెక్కడా లేవు. చాలా అరుదుగా కనిపించే ఈ ఖడ్గమృగాలను చూసేందుకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తుంటారు. అలా సఫారీకి వెళ్లిన తల్లీ కూతురికి ఊహించని అనుభవం ఎదురైంది. పర్యాటకులతో మూడు జీపులు ఒంటి కొమ్ము ఖడ్గమృగాలు ఉన్న చోటుకు రైడ్‌కు వెళ్లాయి. ఈ క్రమంలో రెండు వెహికల్స్ రైట్ తీసుకుంటుండగా.. ఓ జీపులోని తల్లీ కూతురు ఒక్కసారిగా రోడ్డుపైకి ఎగిరి పడ్డారు. ఖడ్గమృగం ముందు పడిపోయారు. ఇంతలో వారికి సమీపంలో ఉన్న మరో రినో మూడో జీపువైపుకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ తల్లీ కూతురు తృటిలో తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

**హైదరాబాద్, జనవరి 6 ( వెలుతురు):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విచారణకు రాకపోవడంతో మళ్లీ నోటీసులు ఇవ్వాలని ఏసీబీ నిర్ణయించినట్లు సమాచారం. నోటీసులు ఇచ్చి విచారించాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. న్యాయవాది సమక్షంలో విచారణ చేయాలని కేటీఆర్ కోరుతున్నారు. ఇప్పటికే కేటీఆర్ క్వాష్ పిటిషన్ తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరితంగా అక్రమకేసు బనాయించిన విషయం తెలిసిందే. విచారణ నిమిత్తం రావాలంటూ ఏసీబీ అధికారులు కేటీఆర్‌కు నోటీలు జారీచేశారు. ఇందులో భాగంగా న్యాయవాదులతో కలిసి ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. అంతకుముందు నందినగర్‌లోని తన నివాసంలో న్యాయవాదులతో చర్చించారు. అనంతరం వారితో కలిసి ఏసీబీ ఆఫీస్‌కు బయల్దేరారు. అయితే ఏసీబీ కార్యాలయం వద్ద కేటీఆర్ కారును పోలీసులు అడ్డుకున్నారు. లీగల్ టీమ్‌కు అనుమతి లేదంటూ నిలిపివేశారు. వారిని దించిన తర్వాతే ఆఫీస్‌లోకి రావాలన్నారు. అయితే లీగల్ టీమ్ ఉంటే అభ్యంతరం ఏంటంటూ ప్రశ్నించారు. న్యాయవాదుల సమక్షంలోనే విచారణ జరగాలన్నారు. పోలీసులపై నమ్మకం లేదు కాబట్టే లాయర్లతో వచ్చానన్నారు. లీగల్ టీమ్‌తో రావద్దని నోటీసుల్లో ఉందా, ఉంటే చూపించాలని పోలీసు అధికారులను ప్రశ్నించారు.

## భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అడ్ హాక్ కమిటీ ఎన్నిక....





**కరీంనగర్ వెలుతురు జనవరి 06:**
భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్ ) అనుబంధ భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా సమావేశం సోమవారం రోజున కరీంనగర్ లోని స్థానిక జిల్లా పోస్టు ఆఫీసు ఆవరణలో జరిగింది. బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, బిపిఈఫ్ సర్కిల్ కార్యదర్శి లక్ష్మి నారాయణ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి, జిల్లా అడ్ హాక్ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా నాగుల ఆంజనేయులు ,సభ్యులు గా ఎస్ అనిల్ కుమార్, జె.సాయి కృష్ణ, ఎం కమలాకర్, బి ప్రదీప్, పి రమేష్ లను ఎన్నుకున్నారు. అలాగే పోస్టు మ్యాన్ విభాగం పి 4 కన్వీనర్ గా మిట్టపల్లి సదయ్య సభ్యులు గా ఒ. విష్ణువర్ధన్, సురేష్, బి మహేందర్, వంశి కృష్ణ లను ఎన్నుకున్నారు. అనంతరం క్యాలండర్ ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలోబీఎంఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ కార్యకర్తలు తిరుపతి రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 6**
మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాట్లాడుతూ, రైతు బంధు పథకం కింద ఇచ్చే పెట్టుబడి సాయం ఏటా ఎకరానికి 15000 వేలు ఇస్తామని ఆశలు పెట్టిన కాంగ్రెస్ ఇప్పుడు 12000 వేలు ఇస్తామని దగా చేస్తుందని కాంగ్రెస్ సర్కార్ రైతుల ఆశలను అడియాసలు చేసిందని ధ్వజమెత్తడం జరిగింది. రైతు భరోసాను రైతు గుండె కోతగా మార్చారు. రైతులు పండించిన పది రకాల పంటలకు మరియు అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని ఇప్పుడు చెప్పి రైతులను మోసం చేయడం జరుగుతుంది కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి ఇది పరాకాష్ట అని తెలపడం జరిగింది. భూమి కలిగిన రైతులకే కాకుండా కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని చెప్పి ఈ విషయాన్ని క్యాబినెట్లో ప్రస్తావించకుండా కౌలు రైతులను మోసం చేయడం జరుగుతుంది. వానాకాలంలో ఎగ్గొట్టిన రైతు భరోసా తో సహా యాసంగికి కలిపి 15 వేల రూపాయలు ఇవ్వాలి. రైతులను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని ఇది వంచన ప్రభుత్వమని విమర్శించడం జరిగింది.


## రామన్నపేట చౌరస్తాలో 3.75 కిలోల గంజాయి పట్టివేత



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 6**
ఏమనగా తేది 05.01.2025 నాడు సాయంత్రం 6.30 గంటల సమయం లో రామన్నపేట లోని అంబేద్కర్ బొమ్మ (T-జంక్షన్) దగ్గర SI రామన్నపేట మరియు అతని సిబ్బంది వాహనాలను తనకి చేయు చుండగా ఒక మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు చిట్యాల వైపు నుండి వలిగొండ వైపు వెళ్ళుతూ పొలిసు వారిని చూసి పారి పోవుటకు ప్రయత్నించగా పొలిసు వారు వారిని పట్టుబడి చేసి విచారించగా వారి పేర్లు కుంచం విజయ్ కుమార్ తండ్రి: శ్రీను, తుమ్మలగూడెం(V), రామన్నపేట మండలం మరియు సిరిగిరి బోయాజ్ తండ్రి: కిష్టయ్య, వలిగొండ గ్రామం & మండలం అని తెలిపినారు. ఆ తరువాత పొలిసు వారు తనకి చేయగా వారి వద్ద మోటార్ సైకిల్ పై ఉన్న జుట్ బ్యాగ్ లో రెండు కవర్ లలో అందజ 3.75 KG గంజాయి దొరికినది, అట్టి గంజాయి ని వారు భద్రాచలం దాటిన తరవాత ఆంధ్ర-ఒడిసా బోర్డర్ నుండి తీసుకోని వచ్చి నారని తెలిపినారని. తరువాత పై వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని SI రామన్నపేట గారు ఒక ప్రకటనలో తెలిపినారు.








# యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ

- **యోగా నిత్యజీవితంలో ఓ భాగం కావాలి...**
- **యోగా నిపుణులు, ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర....**

**కరీంనగర్ వెలుతురు జనవరి 06:**
యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ లాంటిదని, యోగ మనసు, శరీరం మధ్య సామరస్యాన్ని తీసుకురావడంపై దృష్టి పెడుతుందని , ఆరోగ్యకరమైన జీవనానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో యోగ ఒక భాగం కావాలని యోగా నిపుణులు, ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర అన్నారు. మాధవ సేవ సమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా యోగా విశిష్టతను తెలియజేసి , ఆసనాలు, ప్రాణాయామం ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహా సంఘచాలక్ రమణాచారి , మాధవ సేవ సమితి అధ్యక్షులు యెలంకి హన్మంతరావు . సమితి సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎదుల రిజర్వాయర్ నుండి డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు నీరు

- **కృష్ణ నది నీరు ఎత్తిపోసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం**
- **డిండి ఎత్తిపోతాలకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి హర్షనీయం**

సంస్థాన్ నారాయణపురం వెలుతురు జనవరి 06:
డిండి ప్రాజెక్టు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయమని, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు ఎదుల రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యంగా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తో మునుగోడు నియోజకవర్గంలో తాగు,సాగునీటి సమస్యలు పరిష్కారం అవుతుంది అని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు.సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఆరు మాసాల క్రితం డిండి లో ఏర్పాటు చేసిన నీటిపారుదల సమావేశంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి వల్లనే ఈ ప్రాజెక్టును అంకురార్పణ దాల్చిందని డిండి ఎత్తిపోతల పథకానికి 1788 కోట్లతో ఎదుళ్ల రిజర్వాయర్ నుండి నీటిని తరలించే అలైన్మెంట్ ను రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించటం చారిత్రాత్మకమైన నిర్ణయమని అన్నారు. నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ల కృషి ఫలితం, ఐబి అధికారుల సహకారంతో ఈ ప్రాజెక్టు పూర్తయి ప్రజల, రైతంగా చిరకాల కోరికలు నెరవేరుతాయని వారు తెలిపారు. జిల్లాలోని ఈ ప్రాజెక్టుతో నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ పీడిత మునుగోడు నియోజకవర్గం ప్రజలకు మేలు జరుగుతుందని సాగు తాగునీటి వసతులు ఏర్పడతాయని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి ప్రజలకు, రైతంగానికి అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఏపూరి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు రత్తుపల్లి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు చిలుకూరి శ్రీనివాస్, కురిమీద గోపాల్,జక్కల శ్రీశైలం,జక్కల యాదయ్య, మహేశ్వరం విగ్నేశ్వర్,మందుగుల దానయ్య, సురకంటి జనార్దన్ రెడ్డి, రాసమల గాలయ్య,చిలువేరు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆధాని అంబుజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించాలి

- **అఖిలపక్షాల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 6**
ఆదాని గ్రూప్ అంబూజా సిమెంట్ పరిశ్రమ రద్దు చేసినట్లు ప్రకటించాలని రామన్నపేట అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లెల పెంటయ్య, కొ-కన్వీనర్ ఎండీ రెహాన్, బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, టిడిపి మండల నాయకుడు ఫజల్ బేగ్ మాట్లాడుతూ ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని ప్రజాభిప్రాయం సేకరణ పెడితే ఏకపక్షంగా ప్రజలంతా వ్యతిరేకించి రెండు నెలలు గడిచిన ఇప్పటికి ఎలాంటి వైఖరి ప్రభుత్వ అధికారుల నుండి రాకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎలాంటి అనుమతి లేకున్నా భారీ యంత్రాలతో పనులు ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్న యాజమాన్యం ప్రయత్నం చేస్తుందని అడ్డుకున్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. పరిశ్రమను గుట్టుచప్పుడుగా పెట్టాలని ప్రయత్నం చేస్తే మరో లగచర్ల లాగా మహా ప్రజా పోరాటం తప్పదని అన్నారు.వెంటనే పరిశ్రమ రద్దును పబ్లిక్ డొమైన్ లో పెట్టి బహిర్గతపరచాలని అన్నారు. కొమ్మాయిగూడెం వెళ్లే దారిలో ప్రతిపాదించిన నూతన కోర్టును కూడా మార్చేందుకు ప్రయత్నం జరుగుతుందని దాని మూలంగా ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉందని గతంలో రెవెన్యూ శాఖ ఇచ్చిన భూమిలోనే కోర్టు నిర్మాణం జరగాలని అన్నారు. అఖిలపక్ష నాయకులు ఇచ్చిన వినతి పత్రానికి జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ పరిశ్రమపై కాలుష్య నియంత్రణ మండలి నుండి నివేదిక రాగానే బహిర్గత పరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం,కాంగ్రెస్,బిజెపి, సిపిఐ, టిడిపి మండల నాయకులు బండారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు దామాషా ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి

- బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

**మిర్యాలగూడ వెలుతురు జనవరి 06:**
బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రూపొందించిన నూతన కాలమాణిని అమరవీరుల స్థూపం వద్ద బీసీ సంక్షేమ సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. బీసీల జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో :బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి దుర్గయ్య, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం నియోజకవర్గం అధ్యక్షురాలు సందెనబోయిన జయమ్మ,రజక సంఘం పట్టణ స్టీరింగ్ కమిటీ సభ్యులు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జానపాటి రవి, బీసీ మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు మండలి సావిత్రి,రజక సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల సుధాకర్, బీసీ యూవజన సంఘం జిల్లా కార్యదర్శి పోలగాని శంకర్ గౌడ్, బీసీ యువజన నాయకులు దోనేటి అశోక్ ముదిరాజ్,నక్క నాగరాజు, శ్రీనివాస్, రవి, లక్షణ్, సందీప్, రాంబాబు, రాము తదితరులు పాల్గొన్నారు



# రైతు ప్రాణాలను కాపాడిన రాచాల బృందం

## మానవత్వం చాటుకున్న రాచాల బృందంపై ప్రశంసల వెల్లువ





**అడ్డాకుల మండలం వెలుతురు జనవరి 06:** ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయిన రైతును బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ మరియు జిల్లా నాయకులు కాపాడారు. వివరాల్లోకి వెళ్తే మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకులకు చెందిన రైతు గొల్ల మొగిలయ్య తన వ్యవసాయ పొలానికి బైకుపై వెళ్తూ ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయారు. అదే సమయంలో అడ్డాకుల మండలం బలీదుపల్లి చెరువు దగ్గర స్నేహా చికెన్ పరిశ్రమ నుంచి వెలువడే వ్యర్థాలను పరిశీలించి అదే కాలువ రోడ్డులో వస్తున్న బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ బృందం కాలువలో పడిపోయి కేకలు పెడుతున్న రైతును గమనించి హుటాహుటిన తాడును, ప్రథమ చికిత్స చేయడానికి అవసరమైన ఫస్ట్ ఎయిడ్ కిట్ ను తెప్పించి తాడు సహాయంతో రైతును పైకి లాగి ప్రథమ చికిత్స చేశారు.. తన ప్రాణాలను కాపాడిన రాచాల యుగంధర్ గౌడ్ మరియు వారి బృందానికి రైతు మొగిలయ్య కృతజ్ఞతలు తెలిపారు. రైతును కాపాడిన వారిలో బిసి పొలిటికల్ జెఎసి వనపర్తి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్,రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, రమేష్ సాగర్, దేవర శివ, మ్యాదరి రాజు, వనం మల్లేష్ యాదవ్,మహమ్మద్ తదితరులు ఉన్నారు.

# కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## జనవరి 20 న నిరసనలకు కేజీకేఎస్ పిలుపు






**హైదరాబాద్ వెలుతురు జనవరి 06:** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈ ఈనెల 20 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు, నిరసనలు చేయాలని ఈరోజు సుందర,య్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా యం.వి.రమణ మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచం పదివేల మందికి ఇచ్చారని మిగతా వృత్తి చేసే వారందరికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదం జరిగిన వారికి ఎక్స్‌గ్రేషియా నెల రోజుల లోపు ఇస్తామని చెప్పి సంవత్సరమైనప్పటికీ ఇవ్వలేదని వీటిని వెంటనే ఇవ్వాలన్నారు. నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ ను టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని, నందనంలోని నీరా ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ఏరియాలోని సొసైటీలను పునరుద్ధరించి వారికి కూడా సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించి 22 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి ఇచ్చే ఆర్థిక సహాయం నిలిపివేశారని వాటిని కొనసాగించాలని అన్నారు. వృత్తి పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 వేలకు పెంచుతామని,ద్విచక్ర వాహనాలు ఇస్తామన్న ఎన్నికల హామీని అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో ఈనెల 20 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేస్తామని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు, వి.వెంకట నర్సయ్య, పి అచ్చాలు , బాల్నే వెంకట మల్లయ్య, గౌని వెంకన్న, రాష్ట్ర కార్యదర్శులు చౌగాని సీతారాములు, ఎస్ రమేష్ గౌడ్, బూడిద గోపి, బండ కింది అరుణ్, మడ్డి అంజిబాబు, వివిధ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్బగాని బిక్షం, యమగాని ఎంకన్న, కొండా వెంకన్న, కుర్ర ఉప్పలయ్య, బోడపట్ల సుదర్శన్, కప్పల లింగం , రాగిరు కృష్ణయ్య,తాళ్లపల్లి నర్సయ్య ,గౌని సాంబయ్య , నడిమింటి ఆశన్న గౌడ్, గడ్డమీద జంగన్న గౌడ్, బుర్ర శ్రీనివాస్, బోయపల్లి సుధాకర్, ఎం యాదయ్య, లచ్చ గౌడ్, తాళ్లపల్లి తిరుపతి గౌడ్, సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు భీమగోని చంద్రయ్య, గాజుల ఆంజనేయులు, రాచకొండ వెంకట్ గౌడ్, గుణగంటి కృష్ణ, సట్ల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.10.5 కోట్లతో చేపట్టనున్న, బీటీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే







**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 06:** మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టిందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సోమవారం ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి ప్రారంభించారు... ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి సీతక్క అన్నారు. రూ.10.5 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణ పనులకు సోమవారం ఆమె శంకుస్థాపన చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం మావల మండలంలో పలు అభివృద్ధి పనులకు ఆమె భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, దుబ్బగూడలో పీహెచ్సీ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు...

## కొల్లూర్ లో అంగరంగ వైభవంగా

# అయ్యప్ప స్వామి పడిపూజ

- దర్శించుకున్న మైనంపల్లి హన్మంత్ రావు, 'కాట దంపతులు'





**తెల్లాపూర్ వెలుతురు జనవరి 06:** తెల్లాపూర్ మున్సిపాలిటీ కొల్లూర్ గ్రామంలో కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్ గారి ఆధ్వర్యంలో పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు, నామస్మరణతో కొల్లూర్ గ్రామం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంత్ రావు, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు వారి సతీమణి సంగారెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## రంగారెడ్డి జిల్లా ప్రజా వాణి లో

# 52 ఫిర్యాదులు

### - అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్





**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, జనవరి 6:** ప్రజావాణికి (52) ఫిర్యాదులు ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చినఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ - 21, ఇతర శాఖలకు - 31, మొత్తం 52 దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జూ పార్క్ ఫ్లైఓవర్ కు సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరును నామకరణ చేయాలని బిజెపి డిమాండ్

- బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీస్ లు



రాజేంద్రనగర్ వెలుతురు జనవరి 06: సోమవారం రోజున సీఎం రేవంత్ రెడ్డి జూపార్క్ ఫ్లైఓవర్ ని ఓపెనింగ్ కు జిహెచ్ఎంసి కీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం నిధులతో ఫ్లైఓవర్ ఓపెనింగ్ చేయడానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఎమ్ఐఎమ్ అజెండా ను అమలు చేస్తూ ఫ్లై అవర్ బ్రిడ్జికి ఎమ్ఐఎమ్ నిధులతో కట్టిచ్చినట్టు ఎమ్ఐఎమ్ పార్టీ జెండాలు మరియు ఫ్లెక్సీలతో అలంకరించినారు భారతీయ జనతా పార్టీ సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరును నామకరణ చేయాలని బిజెపి డిమాండు చేస్తుంటే పోలీసులు బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ షాపూర్ శంషాబాద్ పోలీస్ స్టేషన్ కి తీసుకు వెళ్లడం జరిగిందిద. డాక్టర్ ప్రేమ్ రాజ్,రాజ్ భూపాల్ గౌడ్, ఎన్ మల్లారెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి, బుక్క గోపాల్, బొక్క బాల్ రెడ్డి, మొంద్రా కొమరయ్య, మల్లేష్ యాదవ్, మెండే నాగేష్, చంద్రయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

(మొదటి పేజీ తరువాయి..)

## సంక్రాంతి రద్దీకి ప్రత్యేక రైళ్లు

మరుసటి రోజు ఉదయం 9 గంటలకు శ్రీకాకుళం రోడ్‌కు చేరుకుంటుంది. అలాగే, జనవరి 12, 16 తేదీల్లో శ్రీకాకుళం రోడ్ నుంచి మధ్యాహ్నం 2.45 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7.35 గంటలకు కాచిగూడ చేరుకోనుంది. ఈ రైలు మల్కాజ్‌గిరి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, పొందూరు స్టేషన్లలో ఆగనుంది. ఈ రైలులో అన్నీ థర్డ్ ఏసీ కోచ్‌లే. చర్లపల్లి – శ్రీకాకుళం రోడ్ ప్రత్యేక రైలు (07617) జనవరి 8న చర్లపల్లిలో రాత్రి 7.20 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు శ్రీకాకుళం రోడ్‌కు చేరుకోనుంది. అలాగే, శ్రీకాకుళం రోడ్– చర్లపల్లి (07618) రైలు.. జనవరి 9న మధ్యాహ్నం 2.45 గంటలకు శ్రీకాకుళంలో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 6.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. ఈ రైలులో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు స్లీపర్, జనరల్ కోచ్‌లు ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎ. శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రైలు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, పొందూరు స్టేషన్లలో ఆగనుంది.

## కుప్పంలో సూర్య ఘర్' సోలార్ పైలట్ ప్రాజెక్టు

వాడుకోవచ్చు.. మిగతా 120 యూనిట్లను గ్రిడ్‌కు అనుసంధానం చేయొచ్చన్నారు. ఏడాదికి రూ.4వేల విలువైన కరెంట్ ఉచితంగా వినియోగించుకోవచ్చని, అదనంగా మరో రూ.5వేలు వరకు ఆదాయం వస్తుందని సీఎం వెల్లడించారు. ప్రజలు భవిష్యత్తులో కరెంట్ బిల్లు కట్టే భారం ఉండదన్నారు. ఈ సందర్భంగా 'స్వర్ణ కుప్పం విజన్–2029' డాక్యుమెంటరీని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘనంగా ఆవిష్కరించారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్యుమెంటరీని సీఎం చంద్రబాబు విడుదల చేశారు. అంతకుముందు నడిమూరు గ్రామంలో సోలా సోలరైజేషన్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు, మంత్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'అసాధ్యం అన్న వాటిని సుసాధ్యం చేసి నిరూపించిన పార్టీ తెలుగుదేశం. విజన్–2020 తయారు చేసినప్పుడు చాలా మంది విమర్శించారు. ఒక డైరెక్షన్ లేకుండా జీవితాల్లో ఎవ్వరూ పైకి రాలేరు. ఏ వ్యక్తి అయినా సరే పద్ధతి ప్రకారం పని చేయగలిగితే జీవితంలో ఏదైనా సాధించే స్థితికి చేరుతారు. తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే ప్రజలకు శాపాలుగా మారుతాయి. సరైన నిర్ణయాలు తీసుకుంటే చరిత్ర మారిపోయే పరిస్థితి ఉంటుంది. మన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు దేశ ప్రధాని అయిన తర్వాత అనేక ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఈ సంస్కరణల వల్ల ఆయన దేశం దశదిశ మార్చారన్న విషయం మనందరం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మన్మోహన్ సింగ్ కూడా మంచి ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మరవలేని వ్యక్తిగా నిలిచారు. ద్రవిడ యూనివర్సిటీ రావడానికి కారణం నందమూరి తారక రామారావు. బాగా కష్టపడితే 2030 నాటికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్‌గా నిలుస్తుంది. అమెరికాలో అమెరికన్ల తలసరి ఆదాయం కంటే భారతీయులు, తెలుగు వారిదే ఎక్కువని చెప్పారు.

## కూటమిలో వేలుపెట్టే ప్రయత్నంలో జగన్

స్థాయి వరకూ మనమందరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సోమవారం పశ్చిమ గోదావరి జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఇటీవల తండ్రిని కోల్పోయిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మను ఆయన నివాసంలో నారా లోకేష్ పరామర్శించారు. అనంతరం కూటమిలోని పార్టీ శ్రేణులతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రతీ నెల నాలుగు వేల కోట్ల రూపాయిల లోటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నడుస్తోందన్నారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందని చెప్పారు. గత సైకో పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకబడిందని విమర్శించారు. వంద సంవత్సరాల వెనక్కి పోయిందని ఆయన సోదాహరణగా వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ.. దేశాభివృద్ధి కోసం పాటుపడుతోన్నారని పేర్కొన్నారు. మీ సమస్యలు ఏమైనా ఉంటే తనకు చెప్పాలని ఆయన కూటమిలోని పార్టీ శ్రేణులకు సూచించారు. అలాగే మీరు తనతో సమన్వయం చేసుకోండి.. లేకుంటే.. మీతో తానే సమన్వయం చేసుకుంటానని వారికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అంతేకానీ విడాకులు లాంటివి మాత్రం ఉండవని కుండ బద్దలు కొట్టారు. గత ఎన్నికల్లో 94 శాతం సీట్లు ఎన్డీయే కూటమి సాధించిందని చెప్పారు. గత ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని సైకో పాలించాడని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ రోజుకూ తెలుగుదేశం పార్టీ అన్ కండిషనల్‌గా కొనసాగుతొందన్నారు. అయితే మనం ఏమి అడిగినా కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తుందని వివరించారు. ఎక్కడైతే పవన్ అన్నపై దాడి చేశారో.. అక్కడే తనపై దాడి చేశారన్నారు. ఆ క్రమంలో నిలబడ్డాం కానీ.. భయపడలేదని ఆయన స్పష్టం చేశారు. ఎస్ఐ వచ్చి రాత్రికి రాత్రి 52 మందిని రాజమండ్రి జైలుకు పంపించాడన్నారు. 151 స్థానాలు గెలిచిన పార్టీకి 11 స్థానాలను మాత్రమే ప్రజలు ఇచ్చారంటే.. మనం ఒళ్ళు దగ్గర పెట్టుకుని పని చేయాల్సి ఉందని కూటమిలోని పార్టీల కేడర్‌కు సూచించారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఫించన్ అందిస్తుందని చెప్పారు. రాష్ట్రం కోసం.. దేశ కోసం.. మనం పని చేయాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి డెవలప్డ్ కంట్రీ గా నిలబడాలనేది ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కల అని మంత్రి నారా లోకేష్ గుర్తు చేశారు.

## ఈ నెల 9న విచారణకు హాజరుకావాలి

- కెటిఆర్‌కు మరోమారు ఎసిబి నోటీసులు

**హైదరాబాద్,జనవరి6( వెలుతురు):.**

ఫార్ములా ఈ–రేస్ వ్యవహారంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈ నెల 9న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గచ్చిబౌలి ఓరియన్ విల్లాకు వెళ్లిన ఏసీబీ అధికారులు.. ఈ మేరకు కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలంటూ ఏసీబీ అధికారులు ఇప్పటికే ఒకసారి కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. విచారణ నిమిత్తం ఇవాళ ఉదయం కేటీఆర్.. ఏసీబీ ప్రధాన కార్యాలయానికి వచ్చారు. అక్కడ తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తనతో పాటు న్యాయవాది వస్తే నష్టమేంటని ప్రశ్నించారు. దీంతో రోడ్డుపైనే తన స్పందనను రాతపూర్వకంగా ఏసీబీ అధికారులకు అందజేశారు. హైకోర్టు తీర్పు తర్వాత చట్టప్రకారం ముందుకెళ్లాలని అందులో పేర్కొన్నారు. విచారణకు హాజరుకాకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలోనే కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులిచ్చారు. ఈ సారి న్యాయవాది సమక్షంలో ప్రశ్నిస్తారా? లేదా అనేది చర్చనీయాంశంగా మారింది.

## జలవిహార్‌లో ఘనంగా సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ 10 వార్షికోత్సవం




**హైదరాబాద్ వెలుతురు జనవరి 06:**

జలవిహార్ లో జరిగిన 10 వార్షికోత్సవం సందర్భంగా సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ యొక్క అధ్యక్షుడు శ్రీకాంత్ గారు మాట్లాడుతు ఈరోజు పదవ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాదులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఏజెన్సీ మిత్రులతో కలిసి సెమినార్ కండక్ట్ చేయడం జరిగింది. ఈ సెమినార్ కి గాను మా చీఫ్ అడ్వైజర్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ ఇందిర శోభన్, మరియు శ్రీ డి టి నాయుడు, ఐపీఎస్ రిటైర్డ్ మరియు ముఖ్య అతిధులుగా విచ్చేసినటువంటి శ్రీ మహేష్ భగవత్ ఎ డీజీపీ లా అండ్ ఆర్డర్, మరియు జనక్ ప్రసాద్ లేబర్ చైర్మన్ మినిమం వెయిట్ కమిటీ




సోమవారం రోజున ఈ మీటింగ్ లో వచ్చినటువంటి అతిధులు మాట్లాడడం జరిగింది. మాకు కావాల్సినటువంటి కొన్ని డిమాండ్స్ మేము రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది సెక్యూరిటీ గాడులుగా 2,50,000 మంది ఉద్యోగులు గవర్నమెంట్ ల వివిధ డిపార్ట్మెంట్లలో ఔట్సోర్సింగ్ పద్ధతి ద్వారా విధులు నిర్వహిస్తున్నారు. మొత్తం 750000 ఉద్యోగులు వారి ఫ్యామిలీస్ ఈ ఇండస్ట్రీ మీద ఆధారపడి ఉంది వీరికి గాను రాష్ట్రవ్యాప్తంగా మినిమం వేజెస్ ఇంప్లిమెంట్ కావాలని వారికి రావాల్సినటువంటి జీవో నెంబర్ 43, 60 ప్రకారం జీతాలు గవర్నమెంట్ చొరవ తీసుకొని ప్రైవేట్ ఇండస్ట్రీ నుంచి గవర్నమెంట్ డిపార్ట్మెంట్ నుంచి వచ్చే విధంగా సర్కులర్ జారీ చేయమని చైర్మన్ గారికి విన్నవించుకున్నాము అలాగే డీజీపీ అడిషనల్ డీజీపీ ల్యాండ్రేటర్ వచ్చారు వారితో కూడా మాట్లాడడం జరిగింది వారు కూడా హామీ ఇచ్చారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఐదు లక్షల మంది సెక్యూరిటీ గార్డ్స్ కి ఒకటే యూనిఫామ్ ఇవ్వడం కోసం కామన్ యూనిఫామ్ రిక్వెస్ట్ ఇవ్వడం జరిగింది వారు దానికి సానుకూలంగా ఓకే అని చెప్పడం జరిగింది. ఇందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 1000 ఏజెన్సీ మిత్రులు ఏకమై మరో మీటింగ్ పెట్టుకొని సీఎం గారి దృష్టికి తీసుకెళ్లి వారికి మా కున్నటువంటి ఇబ్బందులు అన్నీ కూడా చెప్పి ఎందుకంటే మాకు సంబంధించిన డిపార్ట్మెంట్లు లేబర్ హోం డిపార్ట్మెంట్ ఈ రెండు కూడా గౌరవనీయులైన ముఖ్యమంత్రి వారు చూస్తున్నారు కాబట్టీ వారికి మేము ఈ విన్నపాన్ని తెలియజేయాలనుకున్నాము. ఈ మీటింగ్ ద్వారా మరియు మీ మీడియా ద్వారా కూడా మా యొక్క డిమాండ్స్ ని మా యొక్క సమస్యలను విన్నవించుకుంటున్నాము.

## చైనా విజృంభణతో భారత్ అప్రమత్తం

- శ్వాసకోశ వ్యాధుల మాదిరే ఉంటుందని వెల్లడి
- ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న కేంద్ర ఆరోగ్య శాఖ
- కోవిడ్ ప్రోటోకాల్ పాటించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ సూచన





**న్యూఢిల్లీ/హైదరాబాద్,జనవరి6(వెలుతురు):**

చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ విజృంభిస్తోన్న వార్తలు వస్తోన్న నేపథ్యంలో.. భారత్‌లోనూ ఈ కేసులు వెలుగు చూడటం కలవరపాటుకు గురిచేస్తోంది. దీనిపై స్పష్టతనిచ్చిన కేంద్ర ఆరోగ్య శాఖ.. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా హెచ్‌ఎంపీవీ ఇప్పటికే వ్యాప్తిలో ఉందని తెలిపింది. మిగతా శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. అయితే కోవిడ్ ప్రోటోకాల్‌ను పాటిస్తేమంచిదని సూచించింది. దేశంలో ఇన్‌ఫ్లుయెంజా మాదిరి వ్యాధులు లేదా తీవ్ర శ్వాసకోశ వ్యాధులు అసాధారణ రీతిలో ఏమీ లేవని కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది. 'ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే హెచ్‌ఎంపీవీ ఉంటుంది. సాధారణ జలుబు, ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయి. చిన్నారుల్లో, వృద్ధుల్లో ఈ ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా కనిపిస్తుంది' అని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ పేర్కొన్నారు. సీజనల్ శ్వాసకోశ సంబంధింత కేసులను ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామగ్రి, పడకలు, ఇతర వసతులతో భారత్ లోని ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయన్నారు. శీతాకాలంలో అవసరమైన జాగ్రత్తలు వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు జన్యు పరివర్తన జరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొనడం మినహాయించి హెచ్‌ఎంపీవీ వైరస్ గురించి పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని ఐసీఎంఆర్ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ రామన్ గంగాఖేడ్కర్ ఓ మీడియా సంస్థతో చెప్పారు. ప్రస్తుత రకం వైరస్‌తో ఎటువంటి ఆందోళన అవసరం లేదన్నారు. హ్యూమన్ మెటానిమోవైరస్ అనేది ఇదివరకే తెలిసిన వైరస్. ప్రపంచవ్యాప్తంగా పిల్లల్లో సంభవించే శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లలో 12శాతం వరకు ఇదే కారణమవుతోందని అంచనా. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ ని పోలి ఉండే ఈ వైరస్.. ఇతర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల మాదిరిగానే కనిపిస్తుంది. తక్కువ రోగనిరోధక శక్తి కలిగిన వాళ్లలోనే ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. కొన్ని సందర్భాల్లో మాత్రమే ఆసుపత్రిలో చికిత్స అవసరం అవుతుంది. సాధారణంగా 11ఏళ్ల చిన్నారుల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. తొలిసారిగా దీనిని 2001లో నెదర్లాండ్స్‌లో 28 మంది చిన్నారుల్లో గుర్తించారు. ఈ క్రమంలో దేశంలో అత్యున్నత మెడికల్ బాడీ అయిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ బాంబు పేల్చింది. హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉందని హెచ్చరించింది. అయితే శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉందని తెలిపింది. దేశంలో మూడు హెచ్‌ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా, భారత్‌తో సహా అనేక దేశాల్లో హెచ్‌ఎంపీవీతో సంబంధం ఉన్న శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదైనట్లు ఐసీఎంఆర్ తెలిపింది. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్పీ) నెట్‌వర్క్, ఐసీఎంఆర్ డేటా ప్రకారం ఇన్‌ఫ్లూఎంజా లేదా తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంలో అసాధారణ కేసుల పెరుగుదల పరిస్థితి దేశంలో లేదని పేర్కొంది. ఈ వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది. అలాగే హెచ్‌ఎంపీవీ వ్యాప్తి ట్రెండ్‌ను ఈ ఏడాది అంతా ఐసీఎంఆర్ ట్రాక్ చేస్తుందని వివరించింది. హెచ్‌ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రజలకు కీలక విజ్ఞప్తి చేసింది. 'నమస్కారం ముద్దు, హ్యాండ్‌షేక్ వద్దు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. షేక్ హ్యాండ్స్ కారణంగా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపింది. సీజనల్ వ్యాధులు తరుచుగా పిల్లలు, వృద్ధుల్లో అధికంగా వచ్చే అవకాశం ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభు కుమార్ తెలిపారు. హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందితే శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి వీలైనంత వరకు ఈ వైరస్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా కూడా వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చల్లని గాలులకు దూరంగా ఉండడంతో పాటు దూర ప్రయాణాలను వాయిదా వేసుకుంటే మంచిదని చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలి. తరుచుగా సబ్బు లేదా శానిటైజర్‌తో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. జన సమూహాలకు దూరంగా ఉండాలి.. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహారం తీసుకోవాలి. వీలైనంత వరకు ఇంట్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. జలువు, దగ్గు విపరీతంగా ఉంటే.. తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు.

## రెరా వ్యవహారాలన్నీ ఇక ఆన్‌లైన్‌లోనే

- రెరా పెండింగ్ దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్
- అధికారుల తీరుపై మంత్రి నారాయణ ఆగ్రహం

**విజయవాడ,జనవరి6(వెలుతురు):**



ఆఫ్‌లైన్ కాకుండా ఇక ఆన్‌లైన్‌లోనే రెరా కార్యకలాపాలు వచ్చే నెల నుంచి అమలు చేసేలా చూస్తామని పురపాలకశాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. రెరాలో ఆలస్యాలపై వచ్చిన ఫిర్యాదులపై స్పందిస్తూ..రెరా అధికారుల తీరుపై మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడంపై మంత్రి ఫైర్ అయ్యారు. ఏపీ రెరాలో పెండింగ్ దరఖాస్తులపై మంత్రి ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రేరా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెరాలో అనుమతుల కోసం నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి పలువురు బిల్డర్లు, డెవలపర్లు తీసుకొచ్చారు. ఎనిమిది నెలలుగా ఎందుకు దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే దరఖాస్తురాదులను వేధింపులకు గురి చేస్తునట్లు మంత్రికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని కొంతమంది అధికారుల తీరుపై మండిపడ్డారు. అంశాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై మంత్రి నారాయణ ఆరా తీశారు. రెరా అధికారులతో నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఏపీ రెరాకు సంబంధించి అనేక వినతులు వచ్చాయని.. 167 దరఖాస్తులు షార్ట్ ఫాల్స్ పంపారని తెలిపారు. పరిష్కారం కావడంలేదని కొన్ని ఫిర్యాదులు వచ్చాయన్నారు. మా సమాచారం అందుకుని 30 మంది క్లయింట్లు, ప్రతినిధులు వచ్చారు. అనేక అంశాల పై ఈరోజు వారితో చర్చించాం. ఇబ్బందులు పరిష్కారం కోసం కొన్ని సూచనలు చేశాం. ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించాం. కమిటీ వేసి మరింత సరళతరంగా ఉండేలా చూస్తాం. అపార్ట్‌మెంట్, విల్లాలుకొనే వారు నష్టపోకుండా చూస్తాం. ప్రకటనలు చూసి కొనేవారు మోసపోకూడదనే రెరా తీసుకు వచ్చాం. అక్కడ ఉన్న సదుపాయాలు అగ్రిమెంట్ ప్రకారం ఉన్నాయా లేదా అనేది రెరా అధారిటీ పరిశీలిస్తుంది. నాలుగైదు అంశాలు మినహా అన్ని సమస్యలు పరిష్కరించాం' అని మంత్రి వెల్లడించారు. 2016 లో రెరా చట్టం అమల్లోకి వస్తే 2017 నుంచి నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు. 167 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా ఈనెలాఖరుకు పరిష్కరించాలని ఆదేశించామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని.. ఇప్పుడు వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్‌లో జరిగే విధానాన్ని ఆన్ లైన్‌లోకి తెస్తామన్నారు. టీడీఆర్ బాండ్‌లను తాత్కాలికంగా అన్ని చోట్లా ఆపామన్నారు. తణకు అంశంపై విచారణ పూర్తి అయ్యాక సీఎం చంద్రబాబుతో చర్చిస్తామని తెలిపారు. శుక్రవారం , శనివారం మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్‌లతో మాట్లాడానని.. ఈరోజు సాయంత్రం కూడా కాన్ఫరెన్స్ పెట్టినట్లు చెప్పారు. 822 టీడీఆర్‌లు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈనెలాఖరులోపు వీటిని కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశఆరు. విశాఖలో అత్యధికంగా 184 టీడీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ బాగా అభివృద్ధి చెందాలని.. అనుమతుల విషయంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని చెప్పారు. అన్ని రకాల నిబంధనలు పరిశీలించి సరళ తరం చేస్తామన్నారు. సెంట్రల్ యాక్ట్ ప్రకారం లిబరైజ్ చేస్తున్నామని వెల్లడించారు. బిల్డర్లు కూడా నిబంధనలు పాటించి నిర్మాణాలు చేయాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని.. సద్వినియోగం చేసుకోవాలన్నారు. చాలా మంది బిల్డింగ్‌లు నిర్మించారని.. సెంట్రల్ యాక్ట్ ప్రకారం మార్పులను రెరా సూచనలు చేస్తుందన్నారు. బిల్డర్లకు పూర్తిగా చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేయాల్సిందే అని స్పష్టం చేశారు. డబ్బు పెండింగ్‌లో ఉన్నప్పటికీ కొంతమంది ఫిర్యాదు చేస్తున్నారన్నారు. కోర్టులో ఉన్న అంశాలు అక్కడ పరిష్కారం అయ్యాకే అనుమతి ఇస్తామని తెలిపారు. నూతననంగా విధి విధానాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ' రెరాపై ఫిర్యాదులు వచ్చాయనే నేను ఈరోజు పరిశీలించా. యాక్ట్‌లో లేని అంశాలు కొన్ని పెట్టినందున కొన్ని ఇబ్బందులు వచ్చాయి.

## బీసీలను వంచిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం



**హైదరాబాద్ వెలుతురు జనవరి 06:**
బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మాట్లాడిన ముఖ్యాంశాలు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరిట రాష్ట్రంలో అత్యధికంగా బీసీల ఓట్లు పొందింది. సంవత్సరం పాలన గడిచినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల గురించి ఆలోచించలేదు. హామీలు నెరవేర్చలేదు. బీసీలు అధికారానికి, పదవులకు పనికిరారని గతంలో రేవంత్ రెడ్డి మాట్లాడిండు. ఇప్పుడు అదేవిధంగా ప్రభుత్వ పథకాలకు అర్హులు కారనే విధంగా వ్యవహరిస్తున్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ, బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తీరును వ్యతిరేకిస్తూ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా జనవరి 6, 7వ తేదీల్లో రెండు రోజుల పాటు రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాల్లో నిరసన వ్యక్తం చేసి, జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం సమర్పించే కార్యక్రమాన్ని చేపడుతాం. గ్రామగ్రామన కాంగ్రెస్ నాయకులను నిలదీస్తాం. ఉద్యమరీతిలో పోరాడుతాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడలు వంచి బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటాం.

## చిగురింత నరసింహారెడ్డి కీ మాతృవియోగం

- **నివాళి అర్పించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



**వెలుతురు, ఎల్ బి నగర్, జనవరి 6:**
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ వైస్ చైర్మన్, చిగురింత నరసింహారెడ్డి తల్లి పరమపదించారని తెలిసి, బాలాపూర్ వైకుంఠధామం వద్ద నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డి వారి కుటుంబ సభ్యులకి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రజయ్ నివాస్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తా

### - ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**వెలుతురు, ఎల్ బి నగర్, జనవరి 6:**
కొత్తపేట డివిజన్ పరిధిలోని ప్రజాయ్ నివాస్ ఫేస్-1 కాలనీవాసులు పలు సమస్యల మీద ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. దానిలో భాగంగా బ్లాక్-2 నందు బోరు బిల్లు గతంలో 15,000 వచ్చేది. కానీ ప్రస్తుతం లక్షల్లో రావడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి సంబంధించిన అధికారులకు ఫోన్ చేసి వెంటనే ప్రజాయ్ నివాస్ ఫేస్-1 నందు పర్యటించి తగు పరిష్కారం చేయాలని ఆదేశించారు. అలాగే కాలనీ లో ఉన్న పార్క్ కూడా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్,కాలనీవాసులు రామారావు, లింగేశ్వర్, సతీశ్ రెడ్డి,అనంత్,శ్రీనివాస్,ప్రసాద్ రెడ్డి,శివ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు సీతక్క శంకుస్థాపనలు

**ఆదిలాబాద్,జనవరి6( వెలుతురు):**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీ దండే విఠల్‌తో కలిసి సోమవారం భూమిపూజ చేశారు. బల్దియాలో రూ.10 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో సీసీ, బీటీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకం ఆవిష్కరించారు. మావల మండల కేంద్రంలో ఇందిరమ్మ నమూనా గృహ నిర్మాణానికి పూజ చేశారు. దుబ్బకూడా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి పనులను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి శా, ఎస్పీ గౌష్ ఆలం, మున్సిపల్ ఛైర్మన్ జోగు ప్రేమెందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

- **తొమ్మిదిమంది భద్రతా బలగాల హతం**
- **మరో ఆరుగురి పరిస్థితి విషమం**
- **బీజాపూర్ ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు**

**రాయపూర్,జనవరి6( వెలుతురు):**
ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. కుత్రు అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతర పెట్టి పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి. ఐఈడీ పేలిన సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా ఉదయం జవాన్లు కుత్రు అటవీ ప్రాంతంలో ప్రయాణిస్తుండగా.. వారిని లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఐఈడీ పేల్చివేశారు. గతకొన్నాళ్లుగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుకుమా జిల్లాల్లో మావోయిస్టుల కదలికలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య తరచూ కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. శనివారం అర్ధరాత్రి ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన



కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా..ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం భద్రతా దళాలు మావోయిస్టుల కోసం గాలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిది మంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటుచేసుకుంది.. మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మందుపాతర పేలుడులో 9 మంది మరణించగా.. ఆరుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.. మరణించిన తొమ్మిది మందిలో ఎనిమిది మంది దంతెవాడ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ జవాన్లు, ఒక డ్రైవర్ ఉన్నారు. దంతెవాడ, నారాయణపూర్- బీజాపూర్ జిల్లాల నుంచి బృందాలు పాల్గొన్న జాయింట్ ఆపరేషన్ తర్వాత సిబ్బంది తిరిగి వస్తున్నారని, ఈ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని బస్తర్ ఎఐ తెలిపారు. దివారం బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మరణించారు. ఆదివారం 4 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. సోమవారం మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్కౌంటర్ నారాయణపూర్ -దంతేవాడ జిల్లాల సరిహద్దు వెంబడి దక్షిణ అబుజ్‌మాద్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగింది.

# అందుబాటులోకి ఆరాంఘర్- జూ పార్క్ ఫ్లై ఓవర్

- **లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి**
- **దివంగత మన్మోహన్ సింగ్ పేరు పెడుతున్నట్లు ప్రకటన**
- **పాతబస్తీ అభివృద్ధిలో ఎంతో కీలకమన్న ఎమ్మెల్యే అక్బరుద్దీన్**



**హైదరాబాద్,జనవరి6( వెలుతురు):**
ఆరాంఘర్- జూ పార్క్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రూ.799 కోట్ల జీహెచ్‌ఎంసీ నిధులతో ఆరంఘార్ చౌరస్తా నుంచి జూపార్క్ వరకూ 6 లైన్ల ఫ్లై ఓవర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. 4.08 కిలోమీటర్ల పొడువు, 23 మీటర్ల వెడల్పుతో అధికారులు దీన్ని నిర్మించారు. నగరంలో పీవీ ఎక్స్‌ప్రెస్ వే తర్వాత ఇదే రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్.సోమవారం మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు, అధికారులతో కలిసి దీన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం దీనికి దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెడుతున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ఫ్లై ఓవర్ ప్రారంభం కావడంతో నగరంలో ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. ఆరంఘార్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే బెంగళూరు హైవే నుంచి హైదరాబాద్ నగరంలోకి ట్రాఫిక్ అంతరాయం లేకుండా తేలికగా ప్రవేశించవచ్చు. అలాగే ఎంజీబీఎస్ బహదూర్ పుర నుంచి ఎయిర్‌పోర్ట్, బెంగళూరు హైవేకు సులువుగా వెళ్లొచ్చు. తాడ్ బన్ జంక్షన్, దానమ్మ హాట్స్, శాస్త్రీపురం, హాసన్ నగర్, శివరాంపల్లి జంక్షన్ల వద్ద ట్రాఫిక్ చిక్కులు లేకుండా దీనిపైనుంచి నగర వాసులు సులభంగా ప్రయాణించవచ్చు.



ఎస్ఆర్డీపీ కింద నిర్మిస్తున్న 42 ప్రాజెక్టుల్లో ఇప్పటివరకూ 36 ఫ్లై ఓవర్లు, అండర్ పాసులు అందుబాటులోకి వచ్చాయి. కాగా, 37వ ప్రాజెక్టుగా ఆరంఘార్-జూ పార్క్ ఫ్లై ఓవర్ తాజాగా అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఓల్డ్ సిటీ చాలా అందమైన నగరమని.. ఇక్కడ ఉండే ప్రజలంతా ప్రేమానురాగాలతో ఉంటారని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో అక్బరుద్దీన్ పాల్గొని ప్రసంగించారు. 'ఓల్డ్ సిటీలో ఇంత పెద్ద ఫ్లై ఓవర్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రూ.301 కోట్లతో సివరేజ్ పనులు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు. వర్షం నీరు, మురుగు నీరు కలవకుండా వేర్వేరు లైన్ ఏర్పాటు చేయడం సంతోషం. మురుగు నీరును కూడా బాగు చేయడానికి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారని.. దీంతో మూసీలో మురుగు లేకుండా చేయడానికి అవకాశం కలుగుతుంది.'అని వివరించారు. గత ప్రభుత్వం ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్, సింగపూర్ చేస్తామని అన్నారని.. కానీ చార్మినార్ పాదచారుల ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. ఓల్డ్ సిటీకి ప్రతి రోజు వేల సంఖ్యలో టూరిస్ట్‌లు వస్తారని.. ఓల్డ్ సిటీని మరింత డెవలప్ చేస్తే టూరిజం మరింత పెరిగే అవకాశం ఉందని సూచించారు. ప్రభుత్వం తీసుకొస్తామన్న టూరిజం పాలసీలో మక్కా మసీదుతో పాటు ఇతర మసీదులను కూడా చేర్చితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఓల్డ్ సిటీలో కూడా హైరేంజ్ అపార్ట్‌మెంట్ కల్చర్ వస్తుందన్నారు. కొత్తగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రిపై ప్రభుత్వం దృష్టిసారించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. సిటీలో ఉన్న స్టేడియాలను పొలిటికల్ పార్టీ మీటింగ్స్ ఇవ్వకుండా స్పోర్ట్స్‌ను పెంచే విధంగా ఉండాలన్నారు. ఓల్డ్ సిటీ నుంచి ఒలంపిక్స్‌లో మెడల్స్ తీసుకువచ్చే ఫుడ్ బాల్ ప్లేయర్స్ ఉన్నారని.. వారికి ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. ఓల్డ్ సిటీలో హిందూ- ముస్లిం అనే తేడా లేకుండా కలిసిమెలిసి ఉంటారన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో రైలు తీసుకొస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి అక్బరుద్దీన్ ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెట్టుబడి సాయం

- **వ్యవసాయ భూములకే సాయం.. మంచి నిర్ణయం**
- **మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కితాబు**

**హైదరాబాద్,జనవరి6( వెలుతురు):**
ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పెట్టుబడి సహాయం పెంచడానికి ధైర్యం కావాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇవ్వడం మంచి నిర్ణయమని అన్నారు. రేవంత్ ప్రభుత్వ పనితీరుపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. తనకు ఫార్ములా రేసుల గురించి ఎలా తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థమైందని తెలిపారు. ప్రభుత్వం ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. ఆర్థిక పరిస్థితి వల్ల చేయలేకపోతున్నామని ప్రజలకు వివరిస్తే అర్థం చేసుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చలేదని చెప్పారు. దళితులకు మూడు ఎకరాల భూమి విషయంలో బీఆర్ఎస్ చేతులు ఎత్తేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం అభినందనీయమని అన్నారు. జైపాల్ రెడ్డి పేరు పెట్టడానికి కొందరు



వ్యతిరేకించడం సరైంది కాదని చెప్పారు. నూటికి నూరు శాతం ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వాలు ఇప్పటిదాక లేవు అని తెలిపారు. సేద్యయోగ్యమైన భూములకే పెట్టుబడి సహాయం ఇవ్వాలని తాను కూడా సూచించానని అన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లకు, గుట్టలకు, రోడ్లకు రైతుబంధు తొలగించాలని ప్రభుత్వానికి సూచించామని అన్నారు. అసెంబ్లీకి రావడం రాకపోవడం కేసీఆర్ ఇష్టమన్నారు. తమపై అక్రమ కేసులు పెడుతున్నారని అంటున్న వాళ్లే ప్రభుత్వానికి గ్రిప్ రాలేదు అంటున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలపై కమిషన్లు వేసి ఆరు నెలలే అయింది. అప్పుడే రిజల్ట్ ఎలా వస్తుందని అన్నారు. ఏపీ ప్రభుత్వంపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. టీటీడీ దర్శనాలకు తెలంగాణ ప్రజాప్రతినిధుల లెటర్స్ అనుమతించినందుకు ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఒక ప్రభుత్వం ఆపిన ప్రక్రియను కొత్త ప్రభుత్వం అనుమతివ్వడం అభినందనీయమని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

## ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలి

- **ఆదాయ పరిమితిని రూ.10 లక్షలు పెంచాలి**
- **నిర్మలా సీతారమన్‌కు ట్రేడ్ యూనియన్ల వినతి**

**న్యూఢిల్లీ,జనవరి6( వెలుతురు):**
ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలని ట్రేడ్ యూనియన్లు డిమాండ్ చేశాయి. సత్వరమే 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాయి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలు చేయాలని కేంద్రాన్ని ట్రేడ్ యూనియన్లు కోరాయి.2025-26 బడ్జెట్‌లో సూపర్ రిచ్‌పై ట్యాక్సులు వేయాలన్నాయి. ఈ మేరకు సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిగిన బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు.. పలు డిమాండ్లను కేంద్రం ముందుంచారు. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశాయి. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరాయి. సమావేశం అనంతరం యూనియన్ ప్రతినిధులు ఇదే విషయమై మీడియాతో మాట్లాడారు. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ఆపాలని కేంద్రాన్ని కోరినట్లు టీయూసీసీ జాతీయ కార్యదర్శి ఎస్‌పీ తివారీ అన్నారు. ఈసారి బ్జడెట్‌లో సూపర్ రిచ్‌పై 2 శాతం అదనంగా ట్యాక్స్ వేసి.. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఆ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు సైతం సామాజిక భద్రత కల్పించాలని, వారికీ కనీస వేతనాలు కల్పించాలన్నారు.




ఈపీఎస్ - 95 పెన్షన్ కింద ప్రస్తుతం చెల్లిస్తున్న కనీస పెన్షన్ రూ.1000 నుంచి రూ.5 వేలకు పెంచాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ (నార్త్ జోన్) పవన్ కుమార్ కోరారు. దాన్ని వీడీఏకు అనుసంధానం చేయాలని కోరారు. రూ.10 లక్షలకు వరకు ఆదాయపు పన్నును మినహాయించడంతో పాటు పెన్షన్ మొత్తంపై పూర్తిగా ఆదాయపు పన్ను తొలగించాలని కోరారు. ఏడో వేతన కమిషన్ ఏర్పాటు చేసి పదేళ్లు (2014లో) దాటిపోయిందని, 8వ వేతన కమిషన్‌ను సత్వరమే ఏర్పాటు చేయాలని సీఐటీయూ జాతీయ కార్యదర్శి స్వదేశ్ దేవ్ రాయ్ పేర్కొన్నారు. 1980ల్లో కేంద్ర ప్రభుత్వ రంగ ఉద్యోగుల సంఖ్య 21 లక్షలుగా ఉండగా.. 2023-24 నాటికి అది 8 లక్షలకు చేరడంపై ఆందోళన వ్యక్తంచేశారు.

# మెటాన్యూమోవైరస్ పై కేంద్రం కీలక ప్రకటన

● దీంతో భయపడాల్సిన పనిలేదన్న మంత్రి నడ్డా



**న్యూఢిల్లీ,జనవరి6( వెలుతురు):**

మెటాన్యూమోవైరస్ పై కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఈ వైరస్ గురించి ఎవరూ ఆందోళనపడొద్దని, ఇది కొత్త వైరస్ కాదని, దేశ ప్రజలు ప్రశాంతంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా అన్నారు. 2001లో తొలిసారి గుర్తించిన ఈ వైరస్ ప్రపంచ వ్యాప్తంగా చాలా ఏళ్లుగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని, ప్రజారోగ్యాన్ని కాపాడటానికి అవసరమైన చర్యలను అమలు చేస్తుందని ప్రజలకు హామీ ఇస్తూ నడ్డా ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇది కొత్త వైరస్ కాదని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేశారు. ఇది 2001లో మొదటిసారిగా గుర్తించబడింది, ఇది చాలా సంవత్సరాల నుండి ప్రపంచం మొత్తం వ్యాపిస్తోంది. గాలి ద్వారా, శ్వాస ద్వారా వ్యాపిస్తుంది. ఇది అన్ని వయసుల వ్యక్తులను ప్రభావితం చేస్తుంది. శీతాకాలం, వసంత ఋతువులో ఈ వైరస్ ఎక్కువగా వ్యాపిస్తుంది' అని జేపీ నడ్డా చెప్పారు. కర్ణాటక, గుజరాత్‌లకు చెందిన ముగ్గురు పిల్లలకు ఊఓఖు పాజిటివ్ అని తేలిన తర్వాత జేపీ నడ్డా నుంచి ఈ ప్రకటన వచ్చింది. భారత ఆరోగ్య సంస్థలు పరిస్థితిని చురుకుగా పర్యవేక్షిస్తున్నాయని నడ్డా చెప్పారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ , నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ చైనా ఇతర దేశాల పరిణామాలను నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపారు. దేశంలో శ్వాసకోశ వైరల్ ఇన్ఫెక్షన్ల గణనీయమైన పెరుగుదల లేని కేంద్రమంత్రి చెప్పారు.

# మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కేసు

● గురువారానికి వాయిదా వేసిన ధర్మాసనం




**న్యూఢిల్లీ,జనవరి6( వెలుతురు):**

జర్నలిస్టుపై దాడి కేసులో సినీ నటుడు మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వాయిదా వేసింది. సోమవారం మోహన్ బాబు బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ అందుబాటులో లేకపోవడంతో మోహన్ బాబు తరఫు న్యాయవాది ధర్మాసనాన్ని పాస్ ఓవర్ కోరారు. అయితే ఇందుకు న్యాయమూర్తులు అంగీకరించ లేదు. దీంతో కేసు విచారణను గురువారానికి వాయిదా వేశారు. కొద్దిసేపటి తర్వాత సుప్రీంకోర్టు వద్దకు ముకుల్ రోహత్గీ చేరుకున్నారు. బెయిల్ పిటిషన్‌పై విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ససేమిరా అన్న ధర్మాసనం.. గురువారానికి కేసు విచారణను వాయిదా వేసినట్లు తెలిపింది. గత సంవత్సరాంతంలో మంచు మోహన్ బాబు ఫ్యామిలీలో వివాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన రెండు తెలుగు రాష్టాల్లో్ర పెను సంచలనం సృష్టించింది. ఆస్తి పంపకాల్లో తేడాలు రావడంతో మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య వివాదం చెలరేగింది. ఈ వివాదంలో మోహన్ బాబు, విష్ణు ఒక సైడ్ ఉండగా.. మనోజ్ మాత్రం మరో సైడ్ అయిపోయారు. ఈ నేపథ్యంలో విష్ణు, మనోజ్ మధ్య తీవ్ర గొడవలు చోటు చేసుకున్నాయి. ఇద్దరూ పెద్దఎత్తున బౌన్సర్ల పెట్టి మరీ ఘర్షణకు దిగారు. అయితే డిసెంబర్ 10వ తేదీన హైదరాబాద్ జల్‌పల్లిలోని తన నివాసంలోకి మనోజ్‌ను రానీయకుండా మోహన్ బాబు ఆపేశారు. అదే ఇంట్లో తన కుమార్తె ఉండడంతో మనోజ్ పెద్దఎత్తున తన అనుచరులు, జర్నలిస్టులతో ఇంట్లోకి ప్రవేశించేందుకు యత్నించారు. గేట్లు బద్దలు కొట్టి మరీ లోపలికి వెళ్లారు. గేట్లు బద్దలు కొట్టుకుని మనోజ్ ప్రవేశించడంతో మోహన్ బాబు ఇంటి నుంచి బయటకు వచ్చారు. ఇదే సమయంలో ఓ టీవీ ఛానల్‌కు చెందిన జర్నలిస్టు ఆయన్ను ప్రశ్నించేందుకు ప్రయత్నించారు. దీంతో ఆగ్రహించిన మోహన్ బాబు.. రిపోర్టర్ వద్ద ఉన్న మైక్ లాక్కొని అతడిపైనే దాడి చేశారు. దీంతో జర్నలిస్టు తలకు తీవ్రగాయాలు అయ్యాయి. ఘటనపై బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అయితే పోలీసులు తనను అరెస్టు చేయకుండా ఆదే చాలంటూ తెలంగాణ హైకోర్టును మోహన్ బాబు ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతని పిటిషన్‌ను కొట్టివేసింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును మోహన్ బాబు ఆశ్రయించారు. కాగా, ఇవాళ జరగాల్సిన విచారణను అత్యున్నత న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది.

# 27లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

● మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

**అమరావతి,జనవరి6( వెలుతురు):**

ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆదివారం నాటికి 27లక్షల మెట్రిక్ టన్నులు సేకరించామని చెప్పారు. ధాన్యం సేకరణపై మంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. '4,15,066 మంది రైతుల నుంచి ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరించాం. వైకాపా హయాంలో కేవలం 2 లక్షల మంది రైతుల నుంచే ధాన్యం కొన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.6,083.69 కోట్లు జమ చేశాం. వైకాపా హయాంలో ధాన్యం డబ్బులు కూడా సక్రమంగా ఇవ్వలేదు. రైతుల కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం సంక్రాంతి సందడి తెచ్చింది'అని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# బటన్ నొక్కుడెప్పుడు




## వివిధ వర్గాల నుంచి ప్రశ్నలు


**విజయవాడ, జనవరి 6, వెలుతురు:**

గత ప్రభుత్వంలో అలవాటయిన బటన్ నొక్కే కార్యక్రమం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లేదు. 2019 నుంచి 2024 వరకూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బటన్ నొక్కడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. కానీ చంద్రబాబు ప్రాధాన్యతలు వేరు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందచేయాలనుకుంటున్నారు తప్పించి నేరుగా డబ్బులు వారి ఖాతాల్లో నగదు జమ చేసేందుకు పెద్దగా సుముఖత చూపరు. అందుకే గత ఏడు నెలల నుంచి బటన్ నొక్కడం అనేది లేదు. జనాల ఖాతాల్లో కూడా నగదు కనపడటం లేదు. కేవలం పింఛనుదారులకు మినహా ఇప్పటి వరకూ ఆర్థిక సాయాన్ని కూటమి ప్రభుత్వం అందించింది లేదనే చెప్పాలి. అందుకు రాష్ట్ర ఖజానా కూడా ఒక కారణమని అధికార పార్టీ చెబుతుందిగత ప్రభుత్వంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ దాదాపు నెలలో ఒకటి రెండు సార్లు ఎవరో ఒకరికి బటన్ నొక్కి నగదును నేరుగా వారి ఖాతాల్లో జమ చేసేవారు. వారికి ఆర్థికంగా ఇవి ఉపయోగపడేవి. అమ్మఒడి, వసతి దీవెన, చిరు వ్యాపారులు, చేనేతలు, మత్స్యకారులు ఇలా అన్ని సామాజికవర్గాల వారికి కూడా క్యాలెండర్ ను రూపొందించుకుని మరీ నగదును జమ చేసేవారు. తమకు ఈ డబ్బులు గ్యారంటీగా వస్తాయని భావించేవారు. సంక్రాంతి పండగను హుషారుగా ఆనందంగా జరుపుకునే వారు. కానీ గడిచిన ఏడు నెలల నుంచి రూపాయి కూడా బ్యాంకు అకౌంట్ లో పడకపోవడంతో ఒకింత అసంతృప్తితో ఉన్నారన్నది వాస్తవం. బ్యాంకు ఖాతాల్లో నగదు లేక ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు... గత ప్రభుత్వం అప్పులు చేసి వెళ్లిందని, ఖజానా ఖాళీ చేసి వెళ్లిందని అధికార పార్టీ నేతలు చెబుతున్నప్పటికీ దానిని ప్రజలు నమ్మే పరిస్థితి కనిపించడం లేదు. ఎందుకంటే తమకు అవన్నీ అనవసరం. తమకు అవసరమైనది నగదు. అది అందనప్పుడు అభివృద్ధి, సంక్షేమం అంటూ ప్రకటనలు తమకు కూడు బెడతాయా? ని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతలు వేరుగా ఉండటంతోనే ప్రజలకు తొలి రెండు నెలల్లోనే అర్థమయింది. చంద్రబాబు అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రయారిటీ ఇస్తారు. ఆ రెండు దీర్ఘకాలంలో సంపదను సృష్టిస్తాయని ఆయన బలంగా నమ్ముతున్నారు. అప్పుడు ఆర్థికంగా పేదలు బలపడతారని భావిస్తున్నారు. కానీ జనం మాత్రం అలా అనుకోవడం లేదు. తమకు ఎలాంటి నగదు ఇవ్వకపోవడమేంటని కొందరు ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను నిలదీసే పరిస్థితికి గ్రామాల్లో వచ్చిందని అంటున్నారు. ఉత్తరాంధ్రకు చెందిన ఒక ఎమ్మెల్యే అయితే గ్రామస్తులకు నచ్చచెప్పలేక వెనుదిరిగారు. ప్రభుత్వం పాలసీ ప్రకారం వెళు తుంది. రహదారులు బాగాలేకున్నా, రాష్ట్రానికి రాజధానికి లేకున్నా వారికి ఫరక్ పడదు. తమకు అలవాటుగా మారిన నగదు బ్యాంకు ఖాతాల్లో కనిపించకపోయే సరికి ఆ ఫ్రస్టేషన్ ను ప్రజా ప్రతినిధులపై చూపిస్తున్నారంటున్నారు. అయితే ఏడు నెలలే అయినందున ప్రభుత్వం తన ప్రాధాన్యతలను అమలు చేస్తుందని, గతంలో జగన్ కూడా అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలల తర్వాతనే పథకాలు అమలు చేశారని, తాము కూడా అంతేనని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. మొత్తం మీద కూటమి పార్టీ పాలనపై మాత్రం తమకు నగదు బదిలీ చేయడం లేదన్న అసంతృప్తి మాత్రం గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తుందంటున్నారు,గత ప్రభుత్వంలో అలవాటయిన బటన్ నొక్కే కార్యక్రమం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లేదు. 2019 నుంచి 2024 వరకూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బటన్ నొక్కడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. కానీ చంద్రబాబు ప్రాధాన్యతలు వేరు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందచేయాలనుకుంటున్నారు తప్పించి నేరుగా డబ్బులు వారి ఖాతాల్లో నగదు జమ చేసేందుకు పెద్దగా సుముఖత చూపరు. అందుకే గత ఏడు నెలల నుంచి బటన్ నొక్కడం అనేది లేదు. జనాల ఖాతాల్లో కూడా నగదు కనపడటం లేదు. కేవలం పింఛనుదారులకు మినహా ఇప్పటి వరకూ ఆర్థిక సాయాన్ని కూటమి ప్రభుత్వం అందించింది లేదనే చెప్పాలి. అందుకు రాష్ట్ర ఖజానా కూడా ఒక కారణమని అధికార పార్టీ చెబుతుంది. గతంలో అలవాటయి... గత ప్రభుత్వంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ దాదాపు నెలలో ఒకటి రెండు సార్లు ఎవరో ఒకరికి బటన్ నొక్కి నగదును నేరుగా వారి ఖాతాల్లో జమ చేసేవారు. వారికి ఆర్థికంగా ఇవి ఉపయోగపడేవి. అమ్మఒడి, వసతి దీవెన, చిరు వ్యాపారులు, చేనేతలు, మత్స్యకారులు ఇలా అన్ని సామాజికవర్గాల వారికి కూడా క్యాలెండర్ ను రూపొందించుకుని మరీ నగదును జమ చేసేవారు. తమకు ఈ డబ్బులు గ్యారంటీగా వస్తాయని భావించేవారు. సంక్రాంతి పండగను హుషారుగా ఆనందంగా జరుపుకునే వారు. కానీ గడిచిన ఏడు నెలల నుంచి రూపాయి కూడా బ్యాంకు అకౌంట్ లో పడకపోవడంతో ఒకింత అసంతృప్తితో ఉన్నారన్నది వాస్తవం. బ్యాంకు ఖాతాల్లో నగదు లేక ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసిందన్నా... గత ప్రభుత్వం అప్పులు చేసి వెళ్లిందని, ఖజానా ఖాళీ చేసి వెళ్లిందని అధికార పార్టీ నేతలు చెబుతున్నప్పటికీ దానిని ప్రజలు నమ్మే పరిస్థితి కనిపించడం లేదు. ఎందుకంటే తమకు అవన్నీ అనవసరం. తమకు అవసరమైనది నగదు. అది అందనప్పుడు అభివృద్ధి, సంక్షేమం అంటూ ప్రకటనలు తమకు కూడు బెడతాయా? ని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతలు వేరుగా ఉండటంతోనే ప్రజలకు తొలి రెండు నెలల్లోనే అర్థమయింది. చంద్రబాబు అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రయారిటీ ఇస్తారు. ఆ రెండు దీర్ఘకాలంలో సంపదను సృష్టిస్తాయని ఆయన బలంగా నమ్ముతున్నారు. అప్పుడు ఆర్థికంగా పేదలు బలపడతారని భావిస్తున్నారు. గ్రామాల్లో నిలదీత మొదలు... కానీ జనం మాత్రం అలా అనుకోవడం లేదు. తమకు ఎలాంటి నగదు ఇవ్వకపోవడమేంటని కొందరు ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను నిలదీసే పరిస్థితికి గ్రామాల్లో వచ్చిందని అంటున్నారు. ఉత్తరాంధ్రకు చెందిన ఒక ఎమ్మెల్యే అయితే గ్రామస్తులకు నచ్చచెప్పలేక వెనుదిరిగారు. ప్రభుత్వం పాలసీ ప్రకారం వెళుతుంది. రహదారులు బాగాలేకున్నా, రాష్ట్రానికి రాజధానికి లేకున్నా వారికి ఫరక్ పడదు. తమకు అలవాటుగా మారిన నగదు బ్యాంకు ఖాతాల్లో కనిపించకపోయే సరికి ఆ ఫ్రస్టేషన్ ను ప్రజా ప్రతినిధులపై చూపిస్తున్నారంటున్నారు. అయితే ఏడు నెలలే అయినందున ప్రభుత్వం తన ప్రాధాన్యతలను అమలు చేస్తుందని, గతంలో జగన్ కూడా అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలల తర్వాతనే పథకాలు అమలు చేశారని, తాము కూడా అంతేనని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. మొత్తం మీద కూటమి పార్టీ పాలనపై మాత్రం తమకు నగదు బదిలీ చేయడం లేదన్న అసంతృప్తి మాత్రం గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తుందంటున్నారు.

# ఎన్నికలకు మరో 200 కొత్త పంచాయితీలు

**హైదరాబాద్, జనవరి 6, వెలుతురు:**

కొత్తగా మరో 200 గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. శాసనసభ ఎన్నికలకు ముందు ఆయా ప్రజాప్రతినిధులు స్థానికంగా ఇ చ్చిన హామీ మేరకు ఇప్పుడు ఒత్తిడి పెరుగుతోంది. కొత్త పంచాయతీలను ఏర్పాటు చేయాలని కోరు తూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిల నుంచి పం చాయతీరాజ్ శాఖకు విజ్ఞప్తి చేస్తున్నారు. తండా లు, గూడెంలు, పెద్ద గ్రామాలకు అనుబంధంగా ఉన్న కొన్ని ఆవాసాలను కొత్తగా పంచాయతీలుగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు. ఎన్నికల ప్రచార స మయంలో ఆయా స్థానిక ప్రజల కోరిక మేరకు త ప్పకుండా పంచాయతీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు పంచాయతీ సమరానికి సమయం దగ్గర పడడంతో కొత్త పంచాయతీల ఏర్పాటు అంశం తెరమీదకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే పం చాయతీరాజ్ చట్ట సవరణ చేసి పలు మార్పులు చేర్పులు చేసింది. కొన్నిచోట్ల పంచాయతీలను ము న్సిపాలిటీల్లో కలిపింది. మరికొన్ని మున్సిపాలిటీల ను నగర పాలక సంస్థలుగా మార్పు చేసింది. దీం తో పాటు చట్టంలో పలు నిబంధనలను కూడా స వరించింది.పంచాయతీల్లో రిజర్వేషన్లు, ఎన్నికలు తదితర అంశాలను ప్రభుత్వం కొలిక్కి తెస్తోంది. ఇదే సమయంలో కొత్త పంచాయతీలను కూడా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను పరిష్కరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీల సంఖ్య పెరిగితే అందుకు అనుగుణంగా కేంద్ర నిధులు పెరుగుతాయని భావిస్తున్నారు. కొత్త పం చాయతీల ఏర్పాటుకు ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదముద్ర వేసిన తర్వాత ప్రభుత్వం కొత్త గ్రామ పంచాయతీలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంటుంది. అయితే త్వరలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోన్న నేపథ్యంలో పాత పంచాయతీలతో పాటు కొత్తగా ఏర్పాటు అవుతున్న మరో 200 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ఒకేసారి నిర్వహించేలా అధికారులు యోచిస్తున్నారు. కొత్త పంచాయతీల్లో వార్డులు, ఓటర్ల జాబితా కూడా సిద్ధం చేస్తున్నారు. తాజాగా 200 పంచాయతీలను ఏర్పాటు చేస్తే మొత్తం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల సంఖ్య 13,191కు పెరుగుతుంది. కాగా కొత్త పంచాయతీల ఏర్పాటుపై ప్రభుత్వం అధికారికంగా నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది.కొత్తగా ఏర్పాటు చేయాలని కోరుతున్న గ్రామపంచాయతీల్లో అత్యధికంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ములుగు వంటి ఏజెన్సీ జిల్లాల్లోనే ఉన్నాయని సమాచారం. ఆయా జిల్లాల్లో కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీల నుంచి పంచాయతీ రాజ్ శాఖకు విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. కొత్త గ్రామ పంచాయతీలపై ఎన్నికలకు ముందు హామీ ఇచ్చామని, ఎలాగైనా ఏర్పాటుచేసి తీరాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రభుత్వంపై డిమాండ్ చేస్తున్నారు. దీంతో అవసరమైన చోట్ల ఇప్పటికే ప్రతిపాదనలను తీసుకున్న పంచాయతీ రాజ్‌శాఖ పరిశీలన తర్వాత జనాభా దూరం తదితర పారామీటర్ల ఆధారంగా సుమారు 200 కొత్త పంచాయతీల ఏర్పాటు చేయాలనే ఆలోచనకు వచ్చింది. అయితే ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు తక్కువ జనాభా ఉండడంతో చాలా ప్రతిపాదనలను తిరస్కరించి, ఆయా ప్రజాప్రతినిధులకు ఇప్పటికే సమాచారాన్ని ప్రభుత్వం అందించింది.ఒక గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలంటే కనీసం 350 మంది జనాభా ఉండానే నిబంధన కారణంగా ఇబ్బంది ఎదురవుతోంది. 350 జనాభా నిబంధన చాలా చోట్ల అడ్డంకిగా మారింది. ఈ కనీస జనాభా నిబంధనను మార్చయినా అన్నింటికీ ఒకే చెప్పాలని ప్రభుత్వంపై ప్రజాప్రతినిధులు ఒత్తిడి తీసుకొస్తున్నారు. తాము ప్రతిపాదించిన ఒక్క గ్రామాన్ని కూడా తొలగించవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాలు ఆయా గ్రామ పంచాయతీలకు దూరంగా ఉండడం వల్ల పాలనాపరమైన సమస్యలు వస్తున్నాయి. అభివృద్ధి విషయంలో తమను నిర్లక్ష్యం చేస్తున్నారని గూడాలు, తండాల ప్రజలు ఆరోపిస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన అభ్యర్థుల ముందు ఇదే డిమాండ్ పెట్టారు. తాము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని అభ్యర్థులు హామీ ఇచ్చారు. ఇప్పుడా హామీ నిలుపుకునే అవకాశం రావడంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టారు. ఎన్నికలకు ముందే పంచాయతీలను ఏర్పాటు చేస్తే పార్టీకి కూడా కలిసి వస్తుందని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. గూడేలు, తండాలు, అనుబంధ గ్రామాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేస్తే అక్కడి ప్రజలకు దూరభారం కూడా తగ్గుతుంది. కేంద్ర, రాష్ట్రం నుంచి ప్రత్యేక నిధులు కూడా పెరిగి వల్ల అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.



# ఎంజిబిఎస్ నుంచి చంద్రాయణగుట్టకు మెట్రో

● పాతబస్తీ నిర్వాసితులకు పరిహారం అందచేత

● ఎండి ఎన్వీఎస్ రెడ్డితో కలసి అందించిన ఓవైసీ



**హైదరాబాద్,జనవరి6( వెలుతురు):**

హైదరాబాద్ పాతబస్తీ మెట్రో రైలు భూ నిర్వాసితులకు హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మెట్రో రైలు ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. రూ.741 కోట్ల వ్యయంతో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మేర మెట్రో లైను నిర్మిస్తున్నట్లు చెప్పారు. నాలుగేళ్లలో మెట్రో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మెట్రో నిర్మాణంలో జర్మన్ సాంకేతికత వినియోగిస్తామని చెప్పారు. భూ నిర్వాసితులకు గజానికి రూ. 81వేల పరిహారం చెల్లిస్తున్నట్లు తెలిపారు. తొలుత సోమవారం 40 మందికి చెక్కుల పంపిణీ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మొదటి దశలోనే పూర్తి చేయాల్సి ఉండగా.. ఆస్తుల సేకరణ, అలైన్‌మెంట్ వివాదాలతో పదేళ్లుగా నిలిచిపోయింది. దీంతో రెండో దశలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైన రైట్ ఆఫ్ వే కోసం ముందుగా రహదారులు విస్తరించాలి. సర్వే చేపట్టగా 1100 ఆస్తులను సేకరించాల్సి ఉంటుందని అధికారులు తేల్చారు. ఇందుకు సంబంధించి భూసేకరణ నోటిఫికేషన్లు విడతల వారీగా జారీ చేశారు. చదరపు గజానికి రూ.81 వేలుగా పరిహారం ఇవ్వడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నిర్ణయించారు.

# టిడిపి నేతలపై దాడి కేసు

- పిన్నెల్లి అనుచరుడు కిశోర్‌కు రిమాండ్



**పల్నాడు,జనవరి6(వెలుతురు):**
టిడిపి నేతలు బొండా ఉమా మహేశ్వరరావు, బుద్దా వెంకన్నపై దాడి కేసులో నిందితుడు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడు తురకా కిశోర్‌కు మాచర్ల జూనియర్ సివిల్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. హైదరాబాద్‌లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిసేందుకు వస్తున్నాడన్న సమాచారం మేరకు విజయపురి సౌత్ ఠాణా ఎస్సై షఫీ బృందం రెండ్రోజుల క్రితం హైదరాబాద్‌కు వెళ్లింది. ఈ క్రమంలో ఉదయం కిశోర్‌ను, అతని సోదరుడు శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకుని.. మాచర్లకు తీసుకొచ్చారు. కిశోర్‌పై మూడు హత్యాయత్నాలతోపాటు మరో ఏడు ఇతర కేసులున్నాయి. ఆదివారం అతడిని హైదరాబాద్‌లో అరెస్టు చేసిన ఏపీ పోలీసులు.. కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం రెండు వారాల రిమాండ్ విధించింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అరాచకాలకు పాల్పడటంతో నమోదైన కేసుల నేపథ్యంలో మే 22న పిన్నెల్లి సోదరులు హైదరాబాద్‌కు పారిపోయారు. అప్పటి నుంచి వారి అనుచరులు కూడా అజ్ఞాతంలోకి వెళ్లారు. తరువాత పిన్నెల్లి సోదరులిద్దరూ ముందస్తు బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆరు నెలలుగా కిశోర్.. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న తన అన్న శ్రీకాంత్ వద్దే ఉన్నట్లు సమాచారం. గత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వైకాపా నేతలు మాచర్ల నియోజకవర్గంలోని బొదిలవీడులో తెదేపా వారిని నామినేషన్లు వేయనీయకుండా కిశోర్ అడ్డుకున్నారు. దీంతో పార్టీ ఎన్నికల పరిశీలకులుగా బొండా ఉమ, బుద్దా వెంకన్నలను చంద్రబాబు అక్కడికి పంపారు. వీరి కారు మాచర్ల సాగర్ రింగ్‌రోడ్డు వద్దకు రాగానే కర్రలు, కత్తులతో సిద్ధంగా ఉన్న వైకాపా నేతలు దాడులకు తెగబడ్డారు. బొండా ఉమ, బుద్దా వెంకన్నలు ప్రయాణిస్తున్న కారు అద్దాల్లో నుంచి పెద్ద కర్రలతో కిశోర్ వారిపై దాడి చేశాడు. ఈ వీడియోలు అప్పట్లో సంచలనం రేకెత్తించాయి. ఆ దాడిలో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. అతడిపై చర్యలు తీసుకోవాలంటూ తెదేపా నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని ఆదివారం అరెస్టు చేశారు.

# ఢిల్లీ సిఎం అతిషీ పై అనుచిత వ్యాఖ్యలు

- మీడియా ముందు భోరున విలపించిన అతిషి



**న్యూఢిల్లీ,జనవరి6(వెలుతురు):**
ఢిల్లీ సీఎం అతిశీ మీడియా ముందే భోరున విలపించారు. మాజీ ఎంపీ, కల్కాజీ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి తన తండ్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై సోమవారం ఆమె స్పందించారు. రమేష్ బిధూరి వ్యాఖ్యలపై అతిశీ మీడియాతో మాట్లాడుతూ.. నా తండ్రిని బీజేపీ నేత ఘోరంగా అవమానించాడని కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయాల కోసం బీజేపీ నేతలు దిగజారి పోతున్నారని.. రమేష్ బిధూరి వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని ధ్వజమెత్తారు.నా తండ్రి తన జీవితమంతా ఉపాధ్యాయుడిగా పని చేసి.. ఎంతోమంది పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్య నేర్పించారనే విషయం రమేష్ బిధూరికి చెప్పాలనుకుంటున్నా. ఇప్పుడు నా తండ్రికి 80 సంవత్సరాలు. రాజకీయాల కోసం 80 ఏళ్ల వృద్ధుడిని రమేష్ బిధూరి దుర్భాషలాడాడు. ఈ దేశంలో రాజకీయాలు ఇంత దిగజారిపోతాయని నేను ఎప్పుడూ అనుకోలేదు‘ అంటూ అతిశీ ఎమోషనల్ అయ్యారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అతిశీ కల్కాజీ అసెంబ్లీ స్థానం నుండి బరిలోకి దిగుతోన్న విషయం తెలిసిందే. అతిశీకి పోటీగా కల్కాజీ నుంచి రమేష్ బిధూరి బీజేపీ అభ్యర్థిగా పోటీకి నిలబడ్డారు. ఈ క్రమంలోనే రమేష్ బిధూరి కల్కాజీలో ప్రచారం నిర్వహిస్తూ అతిశీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకు అతిశీ మ్లర్గ÷నాగా ఉన్న ఆమె.. ఇప్పుడు అతిషి ఇప్పుడు సింగ్?గా మారిందని.. రాజకీయాల కోసం అతిశీ తన తండ్రిని కూడా మార్చేసిందని.. ఇది ఆమ్ ఆద్మీ పార్టీ లక్షణాన్ని ప్రతిబింబిస్తోందని రమేష్ బిధూరి వ్యక్తిగత విమర్శలు చేశారు. అంతేకాకుండా.. 2001లో భారత పార్లమెంట్?పై దాడికి పాల్పడిన ఉగ్రవాది అఫ్జల్ గురును క్షమించాలని ఆమె తల్లిదండ్రులు క్షమాభిక్ష పిటిషన్‌ను సమర్పించారని ఆయన ఆరోపించారు. అతిశీ కంటే ముందుగా రమేష్ బిధూరి కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీపైన ఇలాగే అనుచిత వ్యాఖ్యలు చేశారు. తనను ఎన్నికల్లో గెలిపిస్తే.. కల్కాజీలో రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గల్లా నున్నగా చేస్తానని షాకింగ్ కామెంట్స్ చేశారు. రాజకీయ లబ్ది కోసం మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తోన్న రమేష్ బిధూరిపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# పేర్ని నాని కేసులో 8 వరకు ఆంక్షలు అమలు

**అమరావతి,జనవరి6(వెలుతురు):**
రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పేర్నినానిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దంటూ గతంలో జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను 8వ తేదీ వరకు పొడిగించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను 7వ తేదీకి వాయిదా వేసింది. రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నానిని ఏ6గా చేరుస్తూ మచిలీపట్నం తాలూకా పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. నాని ఆదేశాల మేరకే లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోదైన నేపథ్యంలో ఆయన పరారీలో ఉన్నారు.

# పెరుగుతున్న క్యాన్సర్ పేషెంట్లు

- ప్రభుత్వ పరంగా అందని సంపూర్ణ వైద్యం
- ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లలేక మృత్యువాత

**విజయవాడ,జనవరి6(వెలుతురు):**
ఇటీవలి కాలంలో క్యాన్సర్ రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగు తుండడం కలవరపెడుతున్నది. అందులో చాలా మందికి పూర్తి స్థాయిలో వైద్యం అందక మృత్యువాత పడుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వైద్య చికిత్స కోసం ఖర్చు భరించే స్థోమత లేకపోవడం.. ఇతర ప్రాంతాల్లోని ప్రభుత్వ దవాఖానలకు వెళ్లే పరిస్థితి లేకపోవడం నిరుపేద రోగుల ప్రాణాల మీదకు వస్తున్నది. ఈ నేపథ్యంలో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయడం ముఖ్యం. క్యాన్సర్ కారకాలపైనా ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోక్యాన్సర్ రోగుల సంఖ్యం టేటా పెరుగుతున్నది. ప్రభుత్వ ప్రధాన దవాఖానతోపాటు వివిధ ప్రైవేట్ వైద్యశాలల్లో ఏటా చికిత్స పొందుతున్న రోగులను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతున్నది. గతంతో పోలిస్తే ఇప్పుడు క్యాన్సర్ ఆస్పత్రులు కిటకిటాడుతున్నాయి. అలాగే వ్యాధి ఎంతలా విస్తరిస్తున్నదో నివేదికలను బట్టి అర్థమవుతుంది. క్యాన్సర్ రోగుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న క్రమంలో స్థానికంగా ప్రభుత్వ వైద్యం పూర్తి స్థాయిలో అందుబాటులో లేక నిరుపేద రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స చేయించుకుంటే ఆర్థిక భారం తప్పడం లేదు. క్యాన్సర్ సోకిన నిరుపేదలైతే చికిత్స చేయించుకునే స్థోమత లేక, దూర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ



దవాఖానలకు వెళ్లలేక మృత్యువాత పడుతున్నారు. చికిత్స పొందుతున్న రోగుల్లో ఏటా వేలల్లో మరణాలు సంభవిస్తున్నట్టు వైద్యులు చెబుతున్నారు. క్యాన్సర్ మునుపటిలా ప్రాణాంతకం కాదని, మొదటి దశలో గుర్తించి సరైన వైద్యం చేయించుకుంటే నయమయ్యే అవకాశమున్నదని వైద్య నిపుణులు చెబుతున్నారు. వ్యాధిని ప్రాథమిక స్థాయిలో గుర్తించినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ప్రభుత్వ దవాఖానలో పూర్తి స్థాయిలో వైద్యం అందించే పరిస్థితి లేక ప్రైవేట్ క్యాన్సర్ ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు. చాలా మంది అక్కడికి వెళ్లలేక వ్యాధిని నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రైవేట్ దవాఖానల్లో వైద్యం చేయించుకునే స్థోమత లేక పోవడంతో మహిళలు చాలా మంది క్యాన్సర్ వ్యాధిని పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. మహిళల్లో ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, ఒరాల్ క్యాన్సర్ వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఇక పురుషుల్లోనూ స్కిన్, బోన్, గొంతు, స్టమక్, పెద్దపేగు వంటి క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తున్నట్టు వైద్యులు చెబుతున్నారు. ఈ లక్షణాలు మహిళల్లోనూ ఎక్కువగానే ఉన్నట్లు తెలుస్తున్నది. క్యాన్సర్ చికిత్స అందించేందుకు వైద్య విధానంలో పలు సేవలు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా క్యాన్సర్‌ను ఉన్న స్టేజీలోనే ఉంచే విధంగా పాటి కీమోథెరపీ, నయం చేసేందుకు ఇమ్యూనోథెరపీ పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. తక్షణమే జిల్లాకో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ దవాఖానను ఏర్పాటు చేయాలని జిల్లా వాసులు కోరుతున్నారు. క్యాన్సర్ రోగులు పెరుగుతున్న నేపథ్యంలో సూపర్ స్పెషాలిటీ దవాఖాన ఏర్పాటుకు కేంద్రం కూడా ముందుకు రావాల్సి ఉంది. క్యాన్సర్‌కు పూర్తి స్థాయిలో ప్రభుత్వ వైద్యం అందిస్తే నిరుపేద రోగులపై ఆర్థిక భారం పడకుండా ఉంటుంది.

# పథకాల అమలు పక్కాగా సాగాలి !




**విజయవాడ,జనవరి6(వెలుతురు):**
పథకాలు ఏవైనా ఓటు బ్యాంక్‌తో కాకుండా..ప్రజల సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షించి కొనసాగించాలి. అవసరం మేరకే పథకాలను ప్రవేశ పెట్టడం జరగాలి. అలా జరిగినప్పుడే వాటికి సార్థకత ఉంటుంది. కొత్తగా రేషన్ కార్డుల మంజూరు, రైతుభరోసాకోసం తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్తగా మళ్లీ రేషన్ కార్డులు ఇస్తామని కూడా అంటున్నారు. ఇప్పటికే జనాభాను మించి పేద కుటుంబాలను గుర్తించి బియ్యం పంపిణీ చేస్తున్నారు. ధరలు పెరిగిన నేటి కాలంలో కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఎపిలో వేలకోట్ల రూపాయల బియ్యం పక్కదారి పట్టాయి. గోడౌన్ల నుంచే మాయం అయ్యాయి. నేతలే సూత్రధారులుగా మారి పక్కదారి పట్టించారు. ఇలాంటి సమయంలో తెలుగు రాష్ట్రాల్లో బియ్యం పథకాన్ని తక్షణం సమీక్షించాలి. వ్యాపా రంగా మారిన చౌకబియ్యం ధరలను పెంచాలి. అలాగే పేదలను గుర్తించి వారికి మాత్రమే బియ్యం అందేలా చేయాలి. దీంతో ఖజానకు వేలకోట్లు ఆదా అవుతాయి. దీనిని సంస్కరించ కుండా పోరాదు. ఉచిత విద్యుత్ కూడా సక్రమంగా పొలాలకు వెళ్లేది లేనిది లెక్క కట్టాలి. రైతుభరోసా కూడా కేవలం పంటలు వేసే వారికి అందాలి. ఈ పథకాలను పక్కాగా లెక్కలు తీసి అమలు చేయాలి. అప్పుడు వేలకోట్లు ఆదా కావడంతో ఖజానాకు భారం తప్పుతుంది. రైతుభరోసాకు సంబంధించి త్వరలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించదిం, రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది.సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఇదే సందర్భంలో రేషన్ బియ్యం, ఉచిత విద్యుత్ పొందుతున్న రైతుల నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవాలి. ఇక్కడే ఎవరు పేదో..ఎవరు కాదో తెలుస్తుంది. గ్రామాల్లో ఎవరెవరు ఉచితంగా పథకాలు అప్పనంగా పొందుతున్నారో క్షేత్రస్థాయి అధికారులకు తెలుసు. పక్కాగా వీటిని అమలు చేయడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. రైతుభరోసా కోసం అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించాలనుకోవడం మంచిదే. గతంలో లాగా ఎవరికి పడితే వారికి రైతుభరోసా పేరుతో దుబారా చేయకపోవడం మంచిదే. ఇది పంటలు పండించే రైతులకు కూడా ధైర్యం ఇచ్చేది కానుంది. జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముందని, సంక్రాంతి పండుగ తర్వాత సర్కార్ రైతు భరోసాను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్దం అవుతున్న వేళ... ప్రత్యేక శ్రద్ద పెట్టాల్సిందే. కేబినెట్ భేటీలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నందున వివరాలు సేకరించడంలో తప్పలేదు. గత ప్రభుత్వం ఒక కోటీ 53 లక్షల ఎకరాలకు రైతుబంధు ఇచ్చింది. గుట్టలు, వెంచర్లు, సాగుచేయని భూములకు కూడా గత ప్రభుత్వం రైతు బంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని, ఇప్పుడు అలా కాకుండా కేవలం సాగు చేసే భూములకు రైతు భరో సా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి పోర్టల్ రికార్డుల ప్రకారం ఒకకోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ఇందులో సాగుచేసే భూమి కోటి 30 లక్షలు ఎకరాలుగా ప్రభుత్వం గుర్తించింది. కేవలం ఈ భూ ములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. తెలంగాణ విస్తీర్ణం 1,12,000 చదరపు కిలోమీటర్లు... అంటే దాదాపు 2 కోట్ల 75 లక్షల ఎకరాల భూమి. దీనిలో కోటీ 60 లక్షల ఎకరాలు వ్యవసాయ భూమి, 66 లక్షల ఎకరాలు అటవీ భూమి, మిగిలినవి గ్రామకంఠాలు, పట్టణాలు, దేవాలయ మాన్యాలు, వక్ఫ్, ఇనాం, శిఖం కింద ఉన్నాయి. ఈ లెక్కలన్నీ కూడా ఉజ్జాయింపు లెక్కలే కానీ, వాస్తవమైన రుజువులు చేయగలిగే స్పష్టమైన లెక్కలు లేవు. దీని కోసం ఎంత కష్టమైనా పొజిషన్ ప్రకారం సమగ్ర భూసర్వే చేసి తీరాలి. భూమికి సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ మేరకు కార్యాచరణ సాగాలి. అన్యాక్రాంతం, కబ్జా అయిన ప్రభుత్వ భూముల రక్షణ తో పాటు దేవాదాయ భూములను కూడా రక్షించాలి. ఇందుకోసం ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయాలి. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌లో అవతవకలు జరిగాయని గుర్తించినందున సరిదిద్దే పనిలో పారదర్శకంగా, పక్కాగా పనిచేయాలి. నిజానికి తెలంగాణ భూ సమాచారం విషయంలో దాపరికాలు ఏమీ ఉండవు. ఏ ఊరిలోకి వెళ్లినా, ఈ భూమి ఎవరిది అని అడిగినా... పూర్తి సమాచారాన్ని ప్రజలు నోటితో చెప్పేస్తారు. అటువంటి తెలంగాణలో భూ విషయంలో రహస్యం చేయడం వెనక ఉన్న మతలబు ఎవరికీ అర్థం కాలేదు. నేడు భూమాతలో ప్రతి విషయాన్ని నిర్భయంగా, నిర్దిష్టంగా తెలుసుకునే అవకాశం కల్పించారు. రానున్న మూడు నెలల్లో మరిన్ని అంశాలను పొందు పరుస్తూ, నిపుణుల నుండి మరికొన్ని సూచనలు, సలహాలు తీసుకొని తెలంగాణ రైతాంగ సమస్యలను తీర్చేందుకు, సులువైన మార్గాలను పొందుపరిచేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా భూమాత పనిచేస్తే రైతులకు గొప్ప భరోసా కల్పించినట్లే అవుతుంది. ఈ క్రమంలోరైతు భరోసా సాయం మీద కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. గత ప్రభుత్వం పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరికి రైతుబంధు ఇచ్చింది. కొండలు, గుట్టలు, ఫామ్‌హౌస్‌లు, కంచెలకు కూడా డబ్బులిచ్చింది. ఈ ప్రభుత్వం కేవలం వ్యవసాయానికి మాత్రమే సాయం అందించాలనే దృఢమైన లక్ష్యంతో ఉన్నది. ప్రతి గ్రామంలోని విలేజ్ అగ్రికల్చరల్ ఆఫీసర్, శాటిలైట్ సహాయంతో పంట పొలాలను గుర్తించి నిజమైన రైతులకు సాయం అందించేందుకు రంగం సిద్ధం చేస్తున్నా తీరు అభినందనీయం. ఈ క్రమంలో విద్యుత్ వాడకం, చౌకబియ్యం సరఫరాలపైనా దృష్టి పెడితే మంచిది.

# అర్జీలను గడువులోగా పరిష్కరించాల్సిందే

- రెవెన్యూ సదస్సుల అర్జీలపై ప్రత్యేక దృష్టిపెట్టండి
- మండలస్థాయి సమన్వయ కమిటీలు క్రియాశీలంగా పనిచేయాలి
- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 120 అర్జీలు

**విజయవాడ,జనవరి6(వెలుతురు):**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా అందిన అర్జీలను నిర్దేశ గడువులోగా నాణ్యతతో పరిష్కరించాల్సిందేనని.. రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జెడ్‌పీ సీఈవో కె.కన్నమ నాయుడు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి పి.జ్యోతి తదితరులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో మొత్తం 120 అర్జీలురాగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 44, ఎంఏయూడీకి సంబంధించి 15, పోలీస్ 14, పంచాయతీరాజ్ 11, డీఆర్‌డీఏ ఏడు, విద్య 5, లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు 4 అర్జీలు వచ్చాయి. వైద్య ఆరోగ్యానికి, మార్కెటింగ్ శాఖలకు మూడు చొప్పున రాగా ఎండోమెంట్స్, గృహ నిర్మాణ శాఖలకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్ఆర్‌టీసీ, పౌర సరఫరాలు, విభిన్న ప్రతిభావంతులు, ఉపాధి కల్పన, మత్స్య, ఇరిగేషన్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమ శాఖలకు ఒకటి చొప్పున అర్జీలు వచ్చాయి. ఈ అర్జీలను నిర్దేశ గడువులోగా పరిష్కరించేందుకు కృషిచేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత సమస్యలపై ఆర్‌డీవోలు, తహసీల్దార్లు మరింత క్రియాశీలంగా పనిచేయాలన్నారు. సమన్వయ శాఖల అధికారుల భాగస్వామ్యంతో సమస్యల పరిష్కారానికి త్వరితగతిన కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.



# హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువ

- ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు రాక

**హైదరాబాద్,జనవరి6( వెలుతురు):**
హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. హైదరాబాద్ నగరంలో చెరువులు, పార్కులు ఆక్రమించి భవనాలు నిర్మించారంటూ ఎక్కువ శాతం ఫిర్యాదులు అందాయి. బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో సోమవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఇవాళ ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు అందాయి. వివిధ జిల్లాల నుంచీ పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో వాటిని స్వీకరించేందుకు అధికారులు నిరాకరించారు. తమ పరిధిలోకి ఆ ప్రాంతాలు రావంటూ వారిని పంపించేశారు. స్వీకరించిన 83 ఫిర్యాదులపై మూడు వారాల్లో చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు.మరోవైపు సంక్రాంతి నుంచి హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సంక్రాంతికి పోలీస్ స్టేషన్లు ప్రారంభం అయితే ఇకపై అక్కడ్నుంచే కార్యకలాపాలు నిర్వహించున్నారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు వంటి ఆక్రమణలపై ఫిర్యాదు చేయాలని భావిస్తే నేరుగా హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే పూర్తి ఏర్పాట్లు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

# గేమ్ ఛేంజర్ బాధితులకు రూ. 10 లక్షలు

రామ్ చరణ్ కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమా విడుదల దగ్గరపడుతుండటంతో గత శనివారం రాజమండ్రిలో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పవన్ కళ్యాణ్ హాజరై చిత్రబృందానికి సినిమా విజయవంతం కావాలని కోరుకున్నాడు. అయితే ప్రీ రిలీజ్ వేడుక అనంతరం విషాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ వేడుక అనంతరం తిరుగు ప్రయాణంలో ప్రమాదవశాత్తు ఇద్దరు రామ్ చరణ్ అభిమానులు రోడ్డు ప్రమాదంలో మరణించారు. కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ (23), తోకాడ చరణ్(22) అనే ఇద్దరు యువకులు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుక అనంతరం బైక్ పై వెళుతుండగా ఆక్సిడెంట్ అవ్వడంతో అక్కడిక్కడే ప్రాణాలు విడిచారు. దీంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. అయితే ఈ విషయం తెలుసుకున్న నిర్మాత దిల్ రాజు వెంటనే స్పందించడంతో పాటు బాధిత కుటుంబాలకు చెరో ఐదు లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుక గ్రాండ్‌గా జరిగింది. అయితే ఈ విషయంలో సంతోషంగా ఉన్న సమయంలో ఇద్దరు రామ్ చరణ్ అభిమానులు రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు తెలిసింది. తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో రామ్ చరణ్ అభిమానులు చనిపోవటం ఎంతో బాధాకరం. వారి కుటుంబాలకు నేను అండగా ఉంటాను. నా వంతుగా వారి కుటుంబాలకు చెరో రూ.5లక్షల ఆర్థిక సాయాన్ని అందిస్తున్నాను. ఇలాంటి ఘటన జరిగినప్పుడు కుటుంబాల్లో ఎంత బాధ ఉంటుందో అర్థం చేసుకోగలను. వారికి నా ప్రగాఢ సానుభూతి అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.






# మణిరత్నం సినిమాకు బాలకృష్ణ కూతురు నో



టాలీవుడ్ సీనియర్ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్. ఈ సినిమాకు బాబీ దర్శకత్వం వహిస్తుండగా.. అగ్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న 'అన్‌స్టాపబుల్' షోకి డాకు మహారాజ్ టీం నుంచి దర్శకుడు బాబీ నిర్మాత వంశీ, మ్యూజిక్ డైరెక్టర్ థమన్ వచ్చి సందడి చేశారు. అయితే ఈ షోలో థమన్ అడిగిన పలు ప్రశ్నలకు బాలయ్య సమాధానమిచ్చారు. 'మీ ఇద్దరి అమ్మాయిల్లో ఎవరిని గారాబంగా పెంచారు?' అని థమన్ బాలయ్యని అడుగగా.. బాలయ్యా సమాధానమిస్తూ.. నా ఇద్దరు కూతుళ్లు బ్రాహ్మణి, తేజస్వినిలను తాను గారాబంగా పెంచానని అయితే తాను బ్రాహ్మణికి ఎక్కువగా భయపడతానని తెలిపారు. అయితే బ్రాహ్మణికి మణిరత్నం నుంచి ఒక సినిమా ఆఫర్ కూడా వచ్చిందని ఆయన తెలిపాడు. అయితే మణిరత్నం ఇచ్చిన ఆఫర్‌ని బ్రాహ్మణి రిజెక్ట్ చేసిందని చెప్పుకోచ్చారు. తనకు సినిమాలంటే అసలు ఆసక్తి లేదని అందుకే నో చెప్పిందని తెలిపాడు. అయితే నా చిన్న కూతురు తేజస్విని అయిన హీరోయిన్‌గా రాణిస్తుందని అనుకున్నాను కానీ ఆమె కేవలం అద్దంలో చూసుకుంటూ నటించేదని చెప్పుకోచ్చాడు బాలయ్య. ఇక నా తర్వాత సినిమాలలో మెగాస్టార్ చిరంజీవి అంటే బ్రాహ్మణికి చాలా ఇష్టమని బాలయ్య చెప్పుకోచ్చాడు.

# ఎమర్జెన్సీ ట్రైలర్ రిలీజ్




బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ'. దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో ఇందిరాగాంధీగా కంగనా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. అయితే రీసెంట్‌గా సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో 1975 నుంచి 1977 వరకు 21 నెలల పాటు 'ఎమర్జెన్సీ' విధించిన విషయం తెలిసిందే. ఈ సమయంలో భారత ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోన్నారు. మీడియా ఎలా అణచివేయబడింది. వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాను జీ స్టూడియోస్, మణికర్ణిక ఫిలిమ్స్ బ్యానర్లు నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి, మిలింద్ సోమన్, శ్రేయాస్ తల్పాడే తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ట్రోల్స్‌తో డిప్రెషన్స్‌లోకి వెళ్లిపోయా - మీనాక్షి చౌదరి

ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న భామల్లో ఒకరు మీనాక్షి చౌదరి. ఈ బ్యూటీ గతేడాది దళపతి విజయ్‌తో ది గోట్ సినిమాలో మెరిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత లక్కీ భాస్కర్‌తో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. అయితే ది గోట్ సినిమా ఈ బ్యూటీ మాత్రం ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. త్వరలోనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా రాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకులకు హాయ్ చెప్పనుంది. ఈ సినిమా జనవరి 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన లైఫ్‌లో ఎదుర్కొన్న కష్టతరమైన విషయాన్ని ఒకటి షేర్ చేసుకుంది. విజయ్‌తో కలిసి నటించిన ది గోట్ సినిమా విడుదలయ్యాక నా నటనపై ఆన్‌లైన్‌లో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఈ ట్రోల్స్‌తో వారంపాటు నేను డిప్రెషన్‌లోకి వెళ్లేలా చేశాయంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మీనాక్షి చౌదరి మరోవైపు జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి విడుదల చేసిన వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.



# పార్వతీదేవిగా కాజల్

మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తుంది. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు మోహన్ లాల్, శరత్ కుమార్ తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా స్టార్ బ్యూటీ కాజల్ అగర్వాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ శివుడి భార్య పార్వతి దేవిగా కనిపించబోతుంది. "ముల్లోకాలు ఏలే తల్లి ! భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి ! శ్రీ కాళ హస్తిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక !" అంటూ ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో పరమశివుడి పాత్రలో అక్షయ్ కుమార్ నటిస్తుండగా.. పార్వతి పాత్రలో కాజల్ నటిస్తున్నట్లు వెల్లడించింది.





# అప్పటి దాకా గేమ్ ఛేంజర్ విడుదల చేయొద్దు

### శంకర్‌కు ఇండియన్ -3 టీం అల్టిమేటం

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ ఇండియన్ 3. భారతీయుడుకు కొనసాగింపుగా వస్తోన్న ఈ చిత్రంలో కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. మరోవైపు శంకర్ దర్శకత్వంలో రాంచరణ్ హీరోగా నటిస్తోన్న గేమ్ ఛేంజర్ జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో గేమ్ ఛేంజర్ విడుదలపై సందిగ్ధం నెలకొంది. దీనిక్కారణం పాపులర్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్ తీసుకున్న నిర్ణయమే. ఇండియన్ 3 షూటింగ్‌ను పూర్తి చేసి విడుదల చేసే వరకు తమిళనాడులో గేమ్ ఛేంజర్‌ను విడుదల చేయొద్దని శంకర్‌కు లైకా ప్రొడక్షన్స్ అల్టిమేటమ్ జారీ చేసింది.
ఈ మేరకు లైకా ప్రొడక్షన్స్ తమిళ నిర్మాత మండలిని కలిసి ఫిర్యాదు చేసింది. అయితే ఇండియన్ 3కి సంబంధించి కొన్ని పోర్షన్లతోపాటు పాట చిత్రీకరణ పెండింగ్‌లో ఉండగా.. గేమ్ ఛేంజర్ విడుదల తర్వాత చిత్రీకరణ పూర్తి చేస్తానని శంకర్ లైకా టీంకు చెప్పినట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ విషయంపై శంకర్–లైకా ప్రొడక్షన్స్ మధ్య చర్చలు కొనసాగుతున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. ఈ నేపథ్యంలో మరి తమిళనాడులో గేమ్ ఛేంజర్ అనుకున్న సమయానికే విడుదలవుతుందా..? లేదా..? అనేది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.





# ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447

- మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814
- పురుష ఓటర్లు 2,02,88,543
- వివరాలు వెల్లడించిన ఎపి ఎన్నికల సంఘం

**అమరావతి,జనవరి6(వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్‌లో 2025 జనవరి 1 నాటికి తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447గా ఉందని ఎన్నికల సంఘం వెల్లడించింది. వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814, పురుష ఓటర్లు 2,02,88,543 మంది ఉన్నారు. సర్వీసు ఓటర్లు 66,690 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 3400 మంది ఉన్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. 18-19 ఏళ్ల మధ్య వయసున్న ఓటర్లు 5,14,646 మంది ఉన్నారు. రాష్ట్రంలో 46,397 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని పేర్కొంది.ఏపీలో తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి.. ఆ తుది జాబితా ప్రకారం ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447కు పెరిగింది.. అందులో పురుష ఓటర్ల సంఖ్య 2,03,52,816గా ఉండగా.. మహిళా ఓటర్ల సంఖ్య 2,10,84,231గా ఉంది.. ఇక, థర్డ్ జెండర్ ఓటర్ల సంఖ్య 3400గా ప్రకటించింది ఈసీ.. వెలగపూడి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి ఈ జాబితాను విడుదల చేశారు.. గతంలో పోలిస్తే పోలింగ్ స్టేషన్ల సంఖ్య 46,165 నుండి 46,397కి పెరిగింది. ముసాయిదా ఓటర్ల జాబితాలు గత ఏడాది అక్టోబర్ 29వ తేదీన ప్రచురించబడ్డాయి.. అయితే, అభ్యంతరాలను 28 నవంబర్ 2024 వరకు స్వీకరించామని.. అభ్యంతరాలకు పరిష్కారం చూపి, కొత్త ఓటర్లను చేర్చిన తర్వాత తుది ఓటర్ల జాబితాలు 6 జనవరి 2025న ప్రచురించినట్టు ఈసీ పేర్కొంది.. దీంతో.. గతంలో 2,02,83,021 ఉన్న పురుష ఓటర్ల సంఖ్య 2,02,88,543కి పెరగగా.. మహిళా ఓటర్ల సంఖ్య 2,10,67,377 నుంచి 2,10,81,814 చేరింది.. ఇక థర్డ్ జెండర్ ఓట్లు 3,394 నుంచి 3,400కి పెరగగా.. మొత్తం ఓటర్ల సంఖ్య 4,13,53,792 నుంచి 4,13,73,757 పెరిగినట్టు ఈసీ పేర్కొంది.. సర్వీస్‌లో ఉన్న పురుష ఓటర్లు 64,273.. మహిళా ఓటర్లు 2,417.. ఇతర సర్వీసుల్లో ఉన్న ఓటర్లలో పురుషులు 2,03,52,816 మంది.. మహిళా ఓటర్లు 2,10,84,231.. థర్డ్ జెండర్ 3,400గా ఉండడంతో.. మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,20,935 నుంచి 4,14,40,447కి పెరిగినట్టు ఏపీ ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది ..

# పీఎంఎఫ్‌ఎంఈ రిసోర్స్ పర్సన్స్ ఎంపికకు దరఖాస్తులు

- అర్హులైన వారు ఈ నెల 8వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,జనవరి6(వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎస్ఈఈడీఏపీ), డీఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పీఎంఎఫ్ఎంఈ) పథకం కింద జిల్లా రిసోర్స్ పర్సన్స్ ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పథకం ద్వారా క్రెడిట్ లింక్డ్ సబ్సిడీతో చిన్నతరహా ఆహార ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్‌ను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా రిసోర్స్ పర్సన్స్‌గా నియమించడం జరుగుతుందన్నారు. ప్రతి మండలానికి ఇద్దరు రిసోర్స్ పర్సన్లను రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పథకానికి అర్హులను గుర్తించడం, పథకం వివరాలు వివరించడం, డీపీఆర్‌ల రూపకల్పన, రుణాలను సమకూర్చడంలో సహాయం వంటి పనులు రిసోర్స్ పర్సన్లు నిర్వహిస్తారన్నారు. రిసోర్స్ పర్సన్లకు స్థిరమైన వేతనం కాకుండా ప్రతిభ ఆధారంగా ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని, పథకం కింద లబ్దిదారుడు బ్యాంకు రుణం పొందిన తర్వాత రూ. 10 వేలు, డీపీఆర్ ప్రకారం యూనిట్ స్థాపన, అధికారికత పూర్తయిన తర్వాత మరో రూ. 10 వేలు అందిస్తారని వివరించారు. 2024, నవంబర్ 1 నాటికి 21-30 ఏళ్లుండి, డిగ్రీ చదువుకున్న యువతీయువకులు రిసోర్స్ పర్సన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని, స్మార్ట్ ఫోన్ కలిగి ఉండటంతో పాటు ఇంటర్నెట్, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ లేదా నేచురల్ డెవలప్‌మెంట్ కార్యకలాపాల్లో అనుభవమున్న వారికి లేదా స్థానిక మండలాల వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.


# రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,జనవరి6(వెలుతురు):**
రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఇష్టా రాజ్యంగా చట్టబద్ధ సంస్థలను వాడుకుంటున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా తీసుకున్న నిర్ణయానికి కేటీఆర్‌పై కేసు పెట్టారని ఆరోపించారు. హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. చట్టాన్ని పోలీసులు గౌరవించడం లేదన్నారు. విచారణ సంస్థలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతిపక్షాల గొంతునొక్కడానికి కాంగ్రెస్ ప్రభుత్వం క్షుద్ర రాజకీయ క్రీడ ఆడుతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరోక్షంగా ఇచ్చే నజరానాలు, హోదాలు, తాయిలాలకు, ప్రలోభాలకు అధికారులు గురి కావొద్దన్నారు. చట్టబద్దంగా పోలీసులు వ్యవహరించాలని హితవు పలికారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు తదితరులు ఉన్నారు.

# కార్పొరేట్లకు కట్టబెడుతూ..

**న్యూఢిల్లీ ,జనవరి6(వెలుతురు):**
అంబాని, అదాని, టాటా తదితర కార్పొరేట్ గ్రూపులకు రాష్ట్రంలో ఎక్కడ ఎంత కోరితే అంత భూమి ఇవ్వడానికీ, వారి కార్యకలాపాలకు అవసరమైన ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు అప్పగించడానికీ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చూపుతున్న ఆసక్తి ఘోరంగా వుంది. గురువారంనాడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం చేసిన నిర్ణయాలు, శుక్రవారంనాటి ఎయిర్‌పోర్టులపై ముఖ్యమంత్రి సమీక్ష అనంతరం వెలువడిన ప్రకటన పరిశీలిస్తే తెలుగు గడ్డను కార్పొరేట్ల అడ్డాగా మార్చడానికి సర్కారు ఎంతగా తహతహలాడుతున్నదో బోధపడుతుంది. గత వైసిపి ప్రభుత్వం వేలకోట్ల రూపాయల అవినీతితో రాష్ట్ర ఖజానాకు లక్షల కోట్ల నష్టం కలిగించే రీతిలో అదాని విద్యుత్ కొనుగోలుకు సెకితో ఒప్పందం కుదుర్చుకోవడంపై చర్చ సాగుతూనే వుంది. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన హక్కులను కాలరాస్తూ పంప్డ్ స్టోరేజి పవర్ పేరిట అదానీ గ్రూపునకు భూపందేరం చేయడం, గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాను హారతి పళ్లెంలో పెట్టి అప్పగించడం చూశాం. అంబానీ గ్రూపులో కీలకమైన పరిమళ్ నత్వానీని ఆ పార్టీ తరఫున రాజ్యసభకు సైతం పంపడం వంటి చర్యలతో గత ప్రభుత్వం కార్పొరేట్లకు ఎంతగా లొంగిపోయిందో అందరికీ తెలిసిందే! ఇప్పుడు టిడిపి కూటమి చేస్తున్న పందేరం, ప్రజల సంపదను కార్పొరేట్ల పరంచేయడానికి పడుతున్న తపన చూస్తుంటే ఇటువంటి విషయాల్లో ఈ రెంటి నడుమ ఎలాంటి తేడా లేదని స్పష్టమవుతోంది. పరస్పరం దూషించుకోవడంలో మాత్రమేగాక కార్పొరేట్ల సేవలోనూ ఎంతలా పోటీ పడుతున్నారో తేటతెల్లమవుతోంది. కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల కోసం రిలయన్స్ సంస్థకు రాష్ట్రంలో 'ఎంత భూమి అవసరమైతే అంత భూమిని, ఎక్కడ కోరుకుంటే అక్కడ' కేటాయించాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. ఈ సంస్థకు రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఎకరాల భూములు కేటాయించాలని ఇటీవల జరిగిన రాష్ట్ర ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశంలోనే తీర్మానించుకున్నారు. మంత్రిమండలి ఆ ప్రతిపాదనను ఆమోదించేసింది. ప్రభుత్వ భూములైతే ఎకరాకు రూ.15 వేలు, రైతుల వద్ద నుంచి



నేరుగా తీసుకుంటే ఎకరాకు రూ.30 వేలు వంతున 15 సంవత్సరాల కాలపరిమితితో లీజుకు ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఏర్పాటయ్యే ఇతర పరిశ్రమలకు కూడా ప్రాధాన్యత ప్రాతిపదికన భూములు కేటాయించాలని నిర్ణయించినట్లు మంత్రి సెలవిచ్చారు. విశాఖలో టిసిఎస్ ఏర్పాటుకు వీలుగా ఎపిఐఐసికి చెందిన మిలీనియం టవర్స్ ఎ, బి బ్లాకుల్లో 2.08లక్షల చదరపు అడుగులు కేటాయించారు. రిలయన్స్ ఇండిస్ట్రీస్ రాష్ట్ర ప్రభుత్వంతో గత నవంబర్ 24న ఎంఓయు చేసుకుందని, 45 రోజుల్లో తమకు కావాల్సిన భూముల వివరాలు తెలిపితే అడ్వాన్స్ పొజిషన్ సౌకర్యం కూడా కల్పిస్తామంటూ అపర శిబి చక్రవర్తి లా అమాత్య వర్యులు గొప్పగా ప్రకటించారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావాలి..యువతకు ఉపాధి కలగాలి..ఆ యా ప్రాంతాలు అభివృద్ధి కావాలి. పరిశ్రమలు, పోర్టులు, ఎయిర్ పోర్టుల వంటి మౌలిక వసతుల కల్పనకు భూమి కావాలి. తప్పదు. అయితే, పడావుగా పడివున్న భూములైతే అంతగా అభ్యంతరాలుండవు. కానీ రెండు- మూడు పంటలు పండే సుక్షేత్రాలను అభివృద్ధి పేరిట కార్పొరేట్లకు కట్టబెట్టడం సర్కారుకు తగని పని. వాటిపై ఆధారపడిన రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలుదార్లు ఇతర ప్రజానీకాన్ని నిరాశ్రయుల్ని చేయడం దారుణం. ఎక్కడ ఎంత అడిగితే అంత భూమిని అడ్వాన్స్ పొజిషన్‌లో అప్పగిస్తామంటే కార్పొరేట్లు ఆగుతారా? పురాణాల్లో చెప్పినట్లు హిరణ్యాక్షుడి మాదిరిగా భూమిని చుట్ట చుట్టేయరా? సెజ్‌లు, పరిశ్రమలు, హబ్‌లు, ఇండిస్టియల్ పార్కులంటూ లక్షల ఎకరాలు చేజిక్కించుకొని, బ్యాంకుల్లో కుదువబెట్టి అప్పులు ఎగ్గొట్టిన ప్రబుద్ధులెందరో ఉన్నారు. అయినా, ఏలినవారు కార్పొరేట్ల పట్ల తమ విధేయతను ఇలా చాటుకుంటున్నారు. ప్రజల సంపదను వారికి కట్టబెడుతున్నారు. దుర్విధానాలతో అగచాట్ల పాలై విసిగిపోయిన జనం ఎన్నికల్లో ఓ పార్టీని ఓడించి ఈ కూటమిని గెలిపించినా అవే విధానాలు కొనసాగుతున్నాయి. కనుక ఆ విధానాలపై పోరాడడం.. వాటిని ఓడించడమే ఏకైక మార్గం.

# పేదరికంపై తప్పుడు అంచనాలు

- దేశంలో నాలుగో వంతు మంది పేదలే
- అమెరికా జనాభా కంటే మన దేశంలో పేదవారే అధికం
- నిగ్గు తేల్చిన అధ్యయనం

**న్యూఢిల్లీ ,జనవరి6(వెలుతురు):**
దేశంలో పేదరికం దాదాపు అంతరించిపోయిందంటూ కొన్ని ప్రభుత్వ సంస్థలు ఊదరగొడుతున్నాయని, కానీ వాస్తవాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని ఓ అధ్యయనం తేల్చింది. ప్రజల దృష్టిని మళ్లించడానికి ఇలాంటి అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆ అధ్యయనం తెలిపింది. సీఏ సేతు, ఎల్టీ అభినవ్ సూర్య, సీఏ రుతు సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం ఇటీవల ప్రచురిత మైంది.అధికారిక గణాంకాల ప్రకారం దేశంలో నాలుగో వంతు మంది ప్రజలు అంటే జనాభాలో 26.4 శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారని అధ్యయనం తెలిపింది. ఇది 2022-23లో నిర్వహించిన కుటుంబ వినియోగ వ్యయ సర్వే (హెచ్‌సీఈఎస్) నుండి తీసుకున్న సమాచారమేనని చెప్పింది. దేశంలో పేదరిక నిష్పత్తి ఐదు శాతం కంటే తక్కువగానే ఉన్నదంటూ నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం మాటలకు ఇది పూర్తి భిన్నం.
'వ్యవసాయ అధ్యయనాల సమీక్ష' పేరిట వచ్చిన సంపాదకీయం ఓ పత్రికలో ప్రచురితమైంది. దేశంలో పేదరికం ఏ మేరకు ఉన్నదన్న విషయంపై గత దశాబ్ద కాలంగా ప్రభుత్వం పెదవి విప్పడం లేదని ఆ సంపాదకీయం గుర్తు చేసింది. అందుకు రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. ఒకటి నాణ్యమైన సమాచారం అందుబాటులో లేకపోవడం. రెండోది పేదరికాన్ని లెక్కించే విధానంలో ప్రభుత్వం మార్పులు చేయడం. జీవన ప్రమాణాలకు సంబంధించిన వివిధ కోణాల నుండి పేదరికాన్ని లెక్కించడానికి వినియోగ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నారు. బెంగళూరులోని వ్యవసాయ అధ్యయనాల ఫౌండేషన్ ఆన్‌లైన్‌లో నిపుణులతో చర్చా గోష్టిని నిర్వహించింది. పేదరికాన్ని ఏదో ఒక పద్ధతిలో లెక్కించాల్సిన అవసరం ఉన్నదని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ మధురా సామినాథన్ చెప్పారు. పేదరికానికి సంబంధించిన చిట్టచివరి అధికారిక అంచనాలు 2013లో ప్రణాళికా సంఘం నుండి వెలువడ్డాయి. ప్రొఫెసర్ సురేష్ టెండుల్కర్ నేతృత్వంలోని నిపుణుల బృందం సిఫార్సు చేసిన దారిద్ర్య రేఖ ఆధారంగా ఆ అంచనాలను రూపొందించారు. కాగా దేశ జనాభాలో పేదలు గ్రామీణ ప్రాంతాలలో 25.7




శాతం, పట్టణ ప్రాంతాలలో 13.7 శాతం ఉన్నారని సంపాదకీయం తెలిపింది. యూపీఏ ప్రభుత్వం సి.రంగరాజన్ నేతృత్వంలో మరో నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది. టెండూల్కర్ బృందం సూచించిన దారిద్ర్యరేఖ కంటే రంగరాజన్ బృందం సూచించింది కొంచెం ఎక్కువగా ఉంది. మనుగడ కోసం ఆహార వస్తువులపై పెట్టే ఖర్చుతో పాటు కొన్ని అత్యవసర ఆహారేతర వస్తువులపై పెట్టే వ్యయాన్ని కూడా అది పరిగణనలోకి తీసుకుంది. 2011-12లో దేశ జనాభాలో గ్రామీణ ప్రాంతాలలో 30.9 శాతం, పట్టణ ప్రాంతాలలో 26.4 శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని నిపుణుల బృందం అంచనా వేసింది. అయితే ఈ అంచనాలను ప్రభుత్వం ఎన్నడూ అంగీకరించలేదు. 2011-12 నుండి 2024 ప్రారంభం వరకూ వినియోగ వ్యయంపై అధికారిక గణాంకాలేవీ విడుదల కాలేదు. 2022 ఆగస్ట్ నుండి 2023 జూలై వరకూ జరిపిన వినియోగ వ్యయ సర్వే వివరాలను గత సంవత్సరం విడుదల చేశారు.ఇటీవల నిర్వహించిన కుటుంబ వినియోగ వ్యయ సర్వే సమాచారాన్ని గతంలో జరిపిన సర్వేలు అందించిన సమాచారంతో పోల్చలేము. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. నమూనాల రూపకల్పనలో, ప్రశ్నావళిలో, సమాచార సేకరణలో అనుసరించిన పద్ధతులలోనూ మార్పులు చోటుచేసుకోవడమే దీనికి కారణం. తమ అధ్యయనం కారణంగా వెలుగు చూసిన విషయాలను పరిశీలిస్తే సిగ్గుచేటుగా ఉన్నాయని 'వ్యవసాయ అధ్యయనాల సమీక్ష' వ్యాఖ్యానించింది. 'దేశ జనాభాలో గ్రామీణ ప్రాంతాలలో 27.4 శాతం, పట్టణ ప్రాంతాలలో 23.7 శాతం మంది పేదలు ఉన్నరన్న అంచనా ప్రకారం గ్రామాలలో 246.7 మిలియన్లు, పట్టణాలలో 114.4 మిలియన్ల మంది పేదలు ఉన్నారని అర్థమవుతోంది. మొత్తంగా చూస్తే 361 మిలియన్ల ప్రజలు రంగరాజన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ నిర్ధారించిన కనీస వ్యయాన్ని సైతం భరించే స్థితిలో లేరు. అమెరికా మొత్తం జనాభా కంటే మన దేశంలోని పేదలే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. జీడీపీ లేదా జాతీయాదాయాన్ని బట్టి చూస్తే ప్రపంచంలో భారత్ ఐదో స్థానంలో ఉంది. పేదరికంతో బాధపడుతున్న వారిని సంఖ్యాపరంగా చూస్తే ప్రపంచంలో మనదే మొదటి స్థానం. ఇది సిగ్గుచేటైన రికార్డు' అని ఆ అధ్యయనం వివరించింది.రంగరాజన్ కమిటీ ప్రతిపాదించిన పద్ధతిపై అధ్యయన రచయితలు దృష్టి సారించారు. దారిద్ర్యరేఖను లెక్కించడానికి దానినే ఉపయోగించారు. దేశంలో పేదరికంతో బాధపడుతున్న వారు జనాభాలో 26.4 శాతం ఉన్నారని తేల్చారు.

# కాకినాడ పోర్టు సెజ్‌కేసు

- ఇడి ముందు హాజరైన విజయసాయి
- కెవి రావు ఎవరో తెలియదని వెల్లడి

**హైదరాబాద్,జనవరి6(వెలుతురు):**
కాకినాడ పోర్టు సెజ్‌కు సంబంధించిన కేసులో వైకాపా ఎంపీ విజయసాయి రెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ ముగిసింది. విచారణ అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరు గంటలపాటు అధికారులు ప్రశ్నించినట్లు చెప్పారు. మొత్తం 25 ప్రశ్నలు అడిగారన్నారు.'కేవీ రావు చేసిన ఆరోపణలపై నన్ను ప్రశ్నించారు. కేవీ రావు ఎవరో నాకు తెలియదు. వైకాపా హయాంలో కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్ (కేఎస్‌పీఎల్), కాకినాడ సెజ్ (కేసెజ్)ల్లోని రూ.3,600 కోట్ల విలువైన షేర్లను కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీ రావు) నుంచి బలవంతంగా లాగేసుకున్న కేసులో ఏపీ సీఐడీ కేసు



నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఎంపీ విజయసాయిరెడ్డికి గతంలోనే నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని సూచించింది. పార్లమెంట్ సమావేశాల కారణంగా ఆయన హాజరుకాలేదు. దీంతో మళ్లీ నోటీసులు ఇవ్వడంతో విజయసాయిరెడ్డి విచారణకు హాజరయ్యారు. ఆయన నా పేరు ఎందుకు చెప్పారో తెలీదు. ఆయన్ని నేనెక్కడా కలవలేదు. పలు విషయాలపై నన్ను అనేకమంది కలుస్తుంటారు. కాకినాడ సీ పోర్టుపై కేవీ రావుకు నేనెప్పుడూ ఫోన్ చేయలేదు. ఆయన్ని తిరుమల స్వామి వద్దకు రావాలని కోరుతున్నా. ఆయన ఫిర్యాదులు నిజమైతే వెంకటేశ్వరస్వామి ఎదుట చెప్పాలి. స్వామి సమక్షంలోనే నిజానిజాలు మాట్లాడుకుంటాం. మే నెలలోని కాల్ డేటా రికార్డ్స్‌ని తెప్పించండి. నేను కేవీ రావుకు ఫోన్ చేసినట్లు తేలితే చేసిన తప్పును అంగీకరిస్తాను. ఒకవేళ ఆయన చెప్పింది నిజమే అయితే.. ఇద్దర్నీ ఎదురెదురుగా కూర్చోబెట్టి విచారించండి. నేను ఎంపీని. నాకు ప్రభుత్వంలో జరిగేవి తెలీదు. ఈడీ అధికారులు అడిగినప్పుడు కూడా అదే చెప్పాను. శరత్ చంద్రరెడ్డితో నాకు బంధుత్వమే తప్ప వ్యాపార సంబంధాలు లేవు. కాకినాడ పోర్ట్స్ వ్యవహారంలో నాకు లుక్‌అవుట్ నోటీసులు వచ్చేంత వరకు నాకు తెలియదు. కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదు తప్పని తేలితే అతడిపై పరువు నష్టం దావా వేస్తా' అని విజయసాయిరెడ్డి అన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com